ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 27, ఆగస్టు 2022 — 16 పేజీలు

## అధికారుల తీరు మారదా...?



8 లో...

# ఏకో గణనాథుడేడి?

- పీవోపి గణేశ్ విగ్రహాలతో ముప్పు
- రసాయనాలతో కలుషితమవుతున్న జలాలు
- మట్టి ప్రతిమల వినియోగంపై ప్రచారం కరువు
- పత్రికా ప్రకటనలకే పరిమితం
- అధికార యంత్రాంగం విఫలం



**ఖమ్మం ప్రభాతవార్త :** మట్టి (ఏకో) గణపతులే శ్రేష్టం.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి. రసాయన విగ్రహాలను వాడొద్దు.. అంటూ పోస్టర్లు, ఊకదంపుడు ఉపన్యాసాలు, పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఏటా వినాయక చవితి ఉత్సవాల్లోనే ఈ హడావుడి కనిపిస్తుంది. ఆ తర్వాత మామూలే.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి రసాయనాలతో తయారు చేసే విగ్రహాలను అమ్ముతున్నా పట్టించుకోని అధికారులు మట్టి విగ్రహాలను ఎందుకు ప్రోత్సహించడం లేదని పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. ఏటా వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి గణపతి వినాయక విగ్రహాల వినియోగంపై ఏటా చెప్పే మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి.

2 లో...



## ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కాలేజీ..

### మంత్రి పువ్వాడ స్వీయ నేతృత్వంలో నిర్మాణ పనులు పూర్తి



**కొత్తగూడెం, ప్రభాతవార్త :** వైద్య విద్యను బలోపేతం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు నిర్ణయాల పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పోరేట్‌కు ధీటుగా విద్యా, వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో విద్యను, వైద్యాన్ని బలోపేతం చేస్తున్నారు సీఎం కేసీఆర్. అందులో భాగంగానే ప్రతీ సామాన్యుడు ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే ఆకాంక్షతో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. మొదటి విడతలో కొత్తగూడెం జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు అయిన నేపథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సారధ్యంలో నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మెడికల్ కాలేజీలో 150 సీట్లతో వైద్య విద్యను సామాన్యులకు మరింత చేరువ చేసింది తెలంగాణ ప్రభుత్వం. గిరిజనులు అత్యధికంగా ఉన్న కొత్తగూడెం జిల్లాకు సైతం మెడికల్ కాలేజీ మంజూరు చేసి సామాన్యులకు కూడా వైద్య విద్యను అందిస్తున్న సీఎం కేసీఆర్, వైద్యారోగ్యశాఖా మంత్రి హరీష్‌రావుకు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

2 లో...

## ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమమే పోలీసుల లక్ష్యం

ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాలైన గద్దమడుగు గ్రామాన్ని సందర్శించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్



8 లో...

## పరీక్షా కేంద్రాలకు ఆలస్యం కాకుండా ముందుగానే చేరుకోవాలి

- జిల్లా ఎస్పీ వినీత్



16 లో...

## వైద్యకళాశాలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**కొత్తగూడెం,ప్రభాతవార్త :** వైద్యకళాశాల ప్రారంభానికి ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, కొత్తగూడెంలో వైద్య కళాశాల నెలకొల్పిన సీఎం కేసీఆర్‌కు జిల్లా ప్రజల తరపున ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు.

16 లో...

# ఎకో గణనాథుడేడి?

మొదటి పేజీ తరువాయి

మట్టి విగ్రహాల వినియోగంపై అధికార యంత్రాంగం విస్తృత స్థాయిలో ప్రచారం చేయడంలో విఫలమవ్వడంతోనే ఈ పరిస్థితి తలెత్తుతోందని ప్రకృతి ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఏటా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో ప్లాస్టరాఫ్ పారిస్ (పిఒపి)తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తుండడంతో నదీ జలాలు తీవ్రంగా కలుషితమవుతున్నాయి. ఏకో గణపతి విగ్రహాలను పూజించాలని న్యాయస్థానాలు సూచిస్తున్నా ఆ దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడంతోనే పివోపి విగ్రహాల వినియోగం తగ్గడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొక్కుబడిగా పత్రికా ప్రకటనలకే, పోస్టర్ల ఆవిష్కరణలకే పరిమితమవడంతో అది క్షేత్రస్థాయిలో నిర్వాహక మండళ్ళ, భక్తుల దృష్టికి చేరడం లేదు. గణేష్ నవరాత్రుల ప్రారంభానికి రెండు నెలల ముందు నుంచే ప్లాస్టరాఫ్ ప్యారీస్ విగ్రహాలను వినియోగించవద్దని సంబంధిత ఉత్సవాల నిర్వాహకులతో అన్ని ప్రధాన పట్టణాల్లో సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సి ఉన్నా ఆ దిశగా చేసిన కసరత్తు నామమాత్రంగానే సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది గణేష్ మహోత్సవాలకు రంగం సిద్ధమవుతున్న తరుణంలో మళ్లీ మట్టి గణపతి వినాయక విగ్రహాల వినియోగంపై చర్చ మొదలయ్యింది. అధికార యంత్రంగా ఇప్పటికైనా మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



**నదులు కలుషితం..:** నవరాత్రి ఉత్సవాల్లో పూజలందుకున్న జిల్లాలోని గణనాథులను నదీ జలాశయాల్లోనే నిమజ్జనం చేసేందుకు వస్తుంటారు. గత కొన్నేళ్లుగా జిల్లాలో గణేష్ విగ్రహాల నిమజ్జనం హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌ను తలపించేలా సాగుతోంది. రెండు వేలకు పైగా విగ్రహాలు నిమజ్జనం చేస్తుండగా అందులో 95 శాతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసినవే కావడం గమనార్హం. ఇలా నిమజ్జనం చేసిన విగ్రహాలు నీటిలో కరిగిపోకుండా వారం రోజుల తర్వాత ఒడ్డుకు చేరి చిందరవందరంగా పడుతున్న దృశ్యాలు భక్తులను మనోవేదనకు గురిచేస్తున్నాయి. ప్రతి సంవత్సరం నిమజ్జనం అనంతరం మానేరు తీరంలో ఈ పరిస్థితి పరిపాటిగా మారింది. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం ఈ పరిస్థితిని అడ్డుకునేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. మట్టి విగ్రహాలనే అనుమతించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## ముస్తఫానగర్‌లో డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన కమిషనర్



**కార్పొరేషన్ ప్రభాతవార్త :** నగర పాలక సంస్థ 23వ వార్డు ముస్తాఫ నగర్‌లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని కమిషనర్ ఆదర్శ్‌సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇంటి యజమానులు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పాటించాలని అన్నారు. పాత కూలర్లు, నీటి తొట్టెలు, టైర్లు, డబ్బాలలో నిలువ వుండే నీటిని తొలగించాలని తెలిపారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు లార్వాలు అభివృద్ధి చెంది దోమలు విపరీతంగా పెరిగిపోతాయని, దీంతో డెంగ్యూ ప్రభలే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మక్బూల్, స్పెషల్ ఆఫీసర్ ఇటికాల భాస్కర్, జవాన్, వెంకటనారాయణ, అంగన్‌వాడీ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎందరికో ఆదర్శ మూర్తి మదర్ థెరిస్సా

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

**మహబూబాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:**

ఇతర దేశంలో జన్మించి మనదేశానికి వచ్చి తన వంతు బాధ్యతగా మానవత్వంతో ఎంతోమంది తన శక్తిమేరకు సహాయ సహకారాలు అందించిన ఎందరికో ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా అని మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సెంటర్ మదర్ థెరిస్సా విగ్రహానికి ఆమె జయంతి వేడుకల సందర్భంగా పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా పక్కన మురికివాడలో నివసిస్తున్న పేదల బాధను చూసి అక్కున చేర్చుకొని ఆదుకున్న త్యాగమూర్తురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి అబ్దుల్ హై, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, బొడ్డు సుధాకర్, వార్డు కౌన్సిలర్లు బాలు నాయక్, దండెబోయిన బుజ్జి వెంకన్న, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధా, మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి పద్మజా, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, చెన్నా సీతారాములు, తిప్పర్తి శ్రీధర్, విజయ, తదితరులు ఉన్నారు.

# ఆలయంను సందర్శించిన జీఎం

**భూపాలపల్లి, ఆగస్టు26, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కెటికే 1వ గని ఆవరణలోని దుర్గామాత ఆలయంను జీఎం బళ్లారి శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ఆలయంకు చేరుకున్న జీఎంకు గనికి చెందిన అధికారులు, ఆలయ కమిటీ మెంబర్లు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయంలో జీఎం శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రూప్ ఆఫ్ ఏజెంట్ ఎంవి రావు, గని మేనేజర్ చంద్రశేఖర్, శైలేంద్రకుమార్, రహీమాన్, లోకేష్, ఆలయ కమిటీ చైర్మన్ దేవరకొండ మధు, తిరుపతిరెడ్డి, ఫిట్ సెక్రటరి గాజె సాంబయ్య, నరేష్ సంపత్, కనకయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.



# సామరస్యం సమన్వాయం ముఖ్యం

**- గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:**

వినాయకచవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగలన్నీ ప్రజలు సామరస్యంగా జరుపుకొని ఏ అవసరం, సదుపాయం కల్పించాల్సి వచ్చినప్పుడు ఇచ్చిపుచ్చుకునే సాంప్రదాయం పాటించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలపై సుప్రీంకోర్టు ఆంక్షల



మేరకు మండపాల వద్ద రాత్రి వేళల్లో మైకులను పెట్టకూడదని, భజన కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పండుగ వేళ వచ్చే పుకార్లను నమ్మకూడదని ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా కమిటీ బాధ్యులు అక్కడే ఉండి పూజలు నిర్వహించి ముస్లీం ప్రార్ధన సమయంలో సమన్వయం పాటించాలన్నారు. విద్యుత్, పోలీస్ శాఖల నిబంధనలు పాటిస్తూ అనుమతులు తప్పక పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సదయ్య, రఘు, సిఐలు, ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# రంగాయచెరువు ప్రధాన కాల్వకు గండి

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**గండిని పూడ్చిన రైతన్నలు**

**నల్లబెల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

మండలంలోని రంగాయచెరువు ప్రధాన కాల్వ గోవిందాపూర్ శివారులోని నల్లమాట్ దగ్గర జులైనెలలో కురిసిన వర్షాలకు భారీ గండి పడటంతో నీరంతా వృదా పోతుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. గండి పడి గత రెండు నెలలు పూర్తవుతున్నప్పటికి దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకో పోగా నిధులు లేవు. మాకు జీతాలు లేవని అధికారులు పేర్కొన్నారంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు గొట్కుల బుచ్చిరెడ్డి, కూన లింగారెడ్డి, గౌరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సుమారు పది మంది రైతులు సమూహంగా ఏర్పడి జెసిబి సహాయంతో తమ సొంత ఖర్చుల నుండి ఆ గండిని శుక్రవారం పూడ్చినట్లు వారు పేర్కొన్నారు. ఇంతజరుగుతున్నప్పటికి సంఘటనస్థలానికి చేరుకున్న సంబంధిత శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారే తప్ప తమకు ఏమాత్రం సహకరించలేదని రైతన్నలు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి గొలుసుకట్టు చెరువులకు రిజర్వాయర్‌లకు పెద్ద పీట వేస్తున్నప్పటికి సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి సమస్యలు సమస్యగా మిగిలిపోతున్నాయని రైతన్నలు పేర్కొన్నారు. ఓ పక్క పంటలకు రంగాయ చెరువు ద్వారా నీరందించే ప్రధాన కాల్వ నల్లమాటు దగ్గర గండి పడటం వల్ల సాగు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ ఇబ్బందులు అటు అధికారులకు, ఇటు పాలకులకు పట్టింపు లేకుండా పోయిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా ఈ పనులు రైతన్నలు యుద్ధ ప్రాతిపాదికన చేయడం వల్లనే గండి పూడ్చడం జరిగింద బాధిత ఆయకట్టు రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి సమస్యలను పునరావృతం కాకుండా నాణ్యతతో కూడిన కాల్వను నిర్మించడంతో పాటు గండ్లు పడిన చోట యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేసి అందరికి అన్నం పెట్టే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాగునీరందించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు.

## ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్యశిబిరం

**గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త**

గూడూరు గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. అయోధ్యా పురం పిహెచ్‌సి ఆధ్వర్య లో నిర్వహించిన ఈ శిబిరంలో పాఠశాల బాలిక లందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 66 మందికి పరీక్షలు చేయగా 18 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని వైద్యాధికారి సాయినాథ్ తెలిపారు. వీరికి కోవిడ్



పరీక్షలు కూడా నిర్వహిం చడం జరిగిందని, అయితే ఎవరికి కూడా పాజిటివ్ రాలేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు బాలికలకు పలు సూచనలు చేసారు. వ్యక్తిగత పరిశు భ్రతను పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగా లని సూచించారు. రెండు రోజులుగా ఈ ఆశ్రమోన్నత పాఠశాలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సంద ర్శించిన క్రమంలో శుక్రవారం వైద్యశిబిరం కూడా నిర్వ హించడంతో ఆశ్రమపాఠశాల ప్రాంగణంలో మూడు రోజులుగా సందడి నెలకొంది. వైద్య శిబిరంలో డిపిఎం ఓ లావారం, హెచ్ఇఓ లోక య, పిహెచ్ఎన్ కోమల, హెచ్‌వి హేమలత, ఎఎన్ఎం రజిత, ఎల్‌టి కృష్ణ పాల్గొన్నారు.

## సంగ్రామయాత్రలో టీఆర్ఎస్ కార్యకర్తపై బీజేపీ నాయకుల దాడి

**జఫర్‌గడ్, ఆగస్టు26, ప్రభాతవార్త:**

జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామానికి ప్రజా సంగ్రామ యాత్ర చేరుకోవడంతో అక్కడే ఉన్న టీఆర్ఎస్ కార్యకర్త బండి సంజయ్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో టీఆర్ఎస్ కార్యకర్త వాగంటి రాజుపై బీజేపీ కార్యకర్తలు దాడిచేశారు. ఈసందర్భంగా ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ లాఠీచార్జిలో బీజేపీ కార్యకర్తలకు సైతం లాఠీదెబ్బలు తగిలాయి. అంతేగాకుండా బీజేపీ కార్యకర్తలు పోలీసులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. లాఠీచార్జి చేసిన పోలీసులు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్‌చేశారు. గాయపడిన వాగంటి రాజును ప్రైవేటు వాహనంలో పోలీసులు జనగామ ఆస్పత్రికి తరలించారు.

# క్రికెట్ పోటీలలో విన్నర్‌గా పోలీస్ టీమ్, రన్నర్‌గా ప్రెస్ క్లబ్

- మాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎస్ఐ షాకీర్ -అధ్యాంతం ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ మ్యాచ్



**సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం కల్లూరు సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ ఫ్రీడం రన్ 22 క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహ బరితంగా సాగాయి. ఈ క్రికెట్ ఉదయం 7. గంటల నుంచి ప్రారంభం కాగా, పోటీలలో 5 జట్లు తలపడ్డాయి. ప్రెస్ క్లబ్ వర్సస్ పోలీస్ జట్టు మధ్య జరిగిన మ్యాచ్ అత్యంత ఉత్సాహబరితంగా ఉత్కంఠ బరితంగా సాగింది. మొదటి మ్యాచ్ పోలీస్ వర్సస్ అడ్వకేట్ బ్యాచ్ మధ్య జరగగా పోలీస్ జట్టు నిలిచింది. ఎస్ఐ షాకీర్ (సత్తుపల్లి) మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచారు. సెకండ్ బ్యాచ్ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ వర్సెస్ ప్రైవేటు టీచర్స్ మధ్య జరగగా, టీచర్ల జట్టు పై ప్రెస్ క్లబ్ నిలిచి ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఈ పోటీలలో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిమ్మగడ్డ శ్రీకాంత్ ఎంపికయ్యారు. థర్డ్ మ్యాచ్ పోలీస్ వర్సెస్ పంచాయతీ జట్టు తపలడగా పంచాయతీ జట్టుపై పోలీస్ జట్టు విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. ఈ మ్యాచ్‌లో అశోక్ మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్‌గా నిలిచారు. భోజనం విరామం అంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ వర్సెస్ పోలీస్ జట్టు తలపడగా స్వల్ప తేడాతో పోలీస్ జట్టు విజయం సాధించి విన్నర్‌గా నిలిచింది. స్వల్ప తేడాతో ప్రెస్ క్లబ్ రన్నర్ కప్ గెలుచుకుంది. బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా అశోక్ (పోలీస్), బెస్ట్ బౌలర్‌గా నర్సింహారావు, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా సత్తుపల్లి ఎస్ఐ ఎస్‌కే. షాకీర్ ఎంపికయ్యారు. అంపైర్స్‌గా మనోజ్ కుమార్, అరవింద్‌లు వ్యహరించారు. విన్నర్, రన్నర్ జట్లకు ప్రెస్ క్లబ్, పోలీస్ వారి చేతుల మీదగా కప్పు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సైదుద్దీన్, మాజీ అధ్యక్షులు ఖాదర్ బాబా, బీమిశెట్టి రాము, సీనేని బాలకృష్ణ (బాలు), సభ్యులు బీవి రామారావు, ఆర్‌విఆర్. ఐ. శ్రీనివాసరావు, దేవా, గురవయ్య, సాంబ, అప్పు, ఐ. శ్రీనివాసరావు, ఆర్‌కే తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్



**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలకు అమలౌతున్న పథకాలు,స్థానిక సంస్థల రిజర్వేషన్లు, సాంప్రదాయ వృత్తుల ఆధునీకరణ తదితర అంశాలపై దేశమంతటా తిరిగి అధ్యయనం చేసి ఆనాటి కేంద్ర ప్రభుత్వంచే 27శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు అయ్యేటట్లుగా కృషి చేసిన మహానుభావుడు ఓబీసీ వర్గాల రిజర్వేషన్ల స్ఫూర్తి ప్రధాతగా నిలిచిపోయిన వ్యక్తి బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ అని డీసీసీబీ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ 104వ,జయంతి సందర్భంగా పలువురు బీసీ, ఎస్సీ,ఎస్టీ నాయకులు ఆయన చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బిందేశ్వర ప్రసాద్ ఒక జమీందారీ కుటుంబంలో జన్మించి, న్యాయవాద వృత్తిని చేపట్టి తర్వాత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని, ఓబీసీల స్థితిగతుల్ని దగ్గరుండి చూసి, అధ్యయన బృందానికి నాయకత్వం వహించి, కేంద్ర ప్రభుత్వానికి ఓబీసీలకు 43శాతం రిజర్వేషన్ కల్పించాలని, 43 అంశాలపై నివేదిక ఇవ్వడం జరిగిందని, ఆ నివేదిక ఫలితంగా,ఈనాడు ఓబీసీలు రిజర్వేషన్ల అమలు ద్వారా ఎంతో మంది బీసీలు చైతన్యవంతులై, విద్యావంతులై, ఉన్నత స్థానాల్లో ఉండటం వెనుక బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ కృషి ఎంతో ఉందని తెలిపారు.ఆ నివేదిక ఆధారంగా మిగిలిన అంశాలను పరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గౌడ సంఘం మండల నాయకులు పల్లె వెంకట రాములు, నూర్‌బాషా దూదెకుల సంఘం జిల్లా నాయకులు షేక్ రబ్బానీ పాషా, మేకల మహేష్ బాబుయాదవ్, యాదవ సంఘం నాయకులు మేకల మల్లికార్జునరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాస్తిపల్లిలో వైభవంగా బోనాల వేడుకలు







**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో శ్రావణ మాసంను పురస్కరించుకుని బోనాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాలతో గ్రామస్తులు గురువారం నిర్వహించారు. వేడుకలలో భాగంగా గ్రామంలోని మహిళలు బోనాలను తలపై మేళ్లతాళ్లలు, డప్పువాయిద్యాలతో గ్రామపురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.గ్రామ దేవతలకు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.వేడుకలతో గ్రామంలో కోలాహలం తోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లోసర్పంచ్ నిక్కిలి కళావతి,ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య,కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయకమిటి చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు,గ్రామపెద్దలు ఉప్పలపాటి శ్రీనివాసరావు, తోటకూరి శివయ్య,దేవెండ్ల నాగేశ్వరరావు, కృష్ణయ్య,దేవెండ్ల రామకృష్ణ,చల్లా లక్ష్మయ్య,దేవెండ్ల కొండ,తమ్మిశెట్టి సంపత్‌కుమార్, బత్తుల మల్లయ్య,ఎర్రబోయిన కృష్ణయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అత్యాచార యత్నం కేసులో ముగ్గురికి రిమాండ్

**కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త** సింగరేణి మండలం దుబ్బతండాలో ఇటీవల ఇంటో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు కారేపల్లి సిఐ ఆరీఫ్ ఆలీఖాన్ గురువారం తెలిపారు బాలికపై అత్యాచార యత్నం కేసులో వంశీ, వీరేందర్, పుల్లారావులపై పోక్సో కేసు నమోదు చేసినట్లు చెప్పారు వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా కోర్టు రిమాండ్ విదించినట్లు చెప్పారు

### నీటి కులాయిలో పడి యువతి మృతి



**తిరుమలాయపాలెం,ఆగస్టు 25, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు నీటీ కుళాయిలో పడి యువతి మృతి చెందిన సంఘటన విచారకరమని మండల పరిధిలోని జూపెడ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం జూపెడ గ్రామానికి చెందిన మట్టి మమత(23) ఉదయం బ్రష్ చేసుకుంటూ ఇంటి వాకిలి ఊడ్చినీళ్ళు చల్లే క్రమంలో ఆమెకి పిడ్స్ వ్యాధి ఉండటం వలన నీళ్ళను తోడే క్రమంలో పిడ్స్ రావడంతో ప్రమాదవశాత్తు నీటికుళాయిలో పడి మృతి చెందింది. ఈ సమయంలో ఎవ్వరు చూడకపోవడం ఈ సంఘటన జరిగినట్లు స్దానికులు తెలిపారు. మట్టి గురవయ్య నిర్మలకు ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉండగా గురువయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందగా కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒకటి, రెండు సంవత్సరాల వ్యవధిలో కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులు మృతి చెం

### బాసర విద్యార్థులకు సర్కార్ భరోసా కల్పించాలి

**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ ఐటీలో గత 6నెలలుగా విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళనలను, దీక్షలు చేపడుతున్న ప్రభుత్వ మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఫలితంగా విద్యార్ది ఆత్మహత్యకు పాల్పడ్డాడని కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గండు సాగర్, ఉప సర్పంచ్ అజ్మీర లక్ష్మణ్‌నాయక్‌లు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.పూర్తి స్థాయి వైస్ చాన్సలర్‌ని నియమించాలంటూ ప్రభుత్వాన్ని కోరినప్పటికి ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఇకనైనా సీఎం కేసీఆర్ బాసర త్రిబుల్ ఐటీని సందర్శించి విద్యార్థులకు భరోసా కల్పించాలని కోరారు.ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి,నల్లమోతు లక్ష్మయ్యల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

### కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు



**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయంలో హుండీని గురువారం లెక్కించారు.ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ బొడ్డు కాంతమ్మ సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు.60 రోజుల్లో రూ.26,666 భక్తుల ద్వారా ఆదాయం రావడం జరిగిందని ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి బాచిమంచి పుల్లయ్య శర్మ,భక్తులు పాల్గొన్నారు.




# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా 11 మందికి ఒక్కొక్కరికి రూ.1,00,116ల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బుడగం శ్రీనివాసరావు, మాజీ గ్రంధాలయం చైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్‌ఖాన్ అరిఫ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచమల్ల రాము, సరెళ్ళ వెంకటేష్ రాగం సుధాకర్, అల్లాడి పాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో చీరల బహిరంగ వేలంపాట

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేటు వద్ద గల శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి భక్తులకు సమర్పించిన సిల్క్, కాటన్ చీరలను బహిరంగ వేలంపాట నిర్వహించబడునని కార్యనిర్వహణాధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల భక్తులు సకాలంలో ఆలయంనకు చేరుకుని వేలంపాట పడుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## సింగిల్‌యూస్ కవర్స్ వాడుతున్న షాపుయజమానులపై గ్రామపంచాయతీ వేటు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో సింగిల్‌యూస్ ప్లాస్టిక్ కవర్స్ వినియోగిస్తున్న షాపు యజమానులకు జరిమానా విధించడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇందిరామార్కెట్ రోడ్డు నందు మూడు షాపులు, మసీద్ రోడ్డు నందు రెండు షాపులు, జీసీసీ రోడ్డు నందు ఒక షాపు, యు.బీ రోడ్డు నందు ఒక షాపులకు జరిమానా విధించినట్లు మొత్తం రూ.35వేలు వసూలు చేసినట్లు తెలిపారు. ఇక నుండి ప్లాస్టిక్ మైక్రాన్స్ 75 లోపు ఉన్న వాటిని వాడరాదని, అలా వ్యాపారం చేసిన వారిపై భారిగా జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేకపూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు ఇచ్చిన నూతన పట్టు వస్త్రములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లిమరల శ్రీనివాసరావు, అనురాధ దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చినటువంటి పట్టుచీరతో అమ్మవారి అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పర్ణశాల హుండీ లెక్కింపు

**-సుమారు రూ.15లక్షల ఆదాయం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం కార్యనిర్వహణాధికారి బి.శివాజీ ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. ది.10.02.2022 నుండి గురువారం వరకు (196 రోజులు) హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో రూ.14,94,823 ఆదాయం వచ్చింది. దీంతో పాటు ఫారెన్ కరెన్సీ యు.ఎస్ డాలర్ 1, ఉమెన్ బైసా 100, సౌదీ అరేబియన్ రియాల్స్ 1, కువైట్ 1/2 దినార్ వచ్చాయని శివాజీ తెలిపారు. పర్ణశాల, భద్రాచలం సిబ్బంది పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం కమిటీ వితరణ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన తన్నీరు శ్రీను, భార్య ఉమాదేవీ (అంగన్‌వాడీ టీచర్) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. శ్రీను సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న మీ కోసం మేమున్నాం కమిటీ అధ్యక్షుడు నీలి ప్రకాష్ సోషల్‌మీడియా గ్రూప్ ద్వారా దాతలు ఆర్థిక సహాయం అందించాలని అభ్యర్థించారు. అనుహ్యాంగా మంచి స్పందన వచ్చింది. సంకల్పం మంచిది కావడంతో దతలు తమకు తోచిన సహాయాన్ని అందించారు. వివిధ వ్యక్తుల ద్వారా వచ్చిన రూ.21వేల నగదును గురువారం తన్నీరును శ్రీనుకి మరో దాత పాసికంటి శ్రీదేవీ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. సోషల్ మీడియా వేదికగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన రావడం ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మేమున్నాం కమిటీ సభ్యులు దొడ్డి సూరిబాబు, తాండవ రాయుడు, దొడ్డా ప్రభుదాస్, చింతూరి రజనీకాంత్, తాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల, సాయిరాం పాఠశాల ఆవరణలో ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారి ఆధ్వర్యంలో బుధవారం వరద సమయంలో పాఠ్యపుస్తకాలు కోల్పోయిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం రో॥ టి.ఎస్.భాస్కర్‌రావు మాట్లాడుతూ .. తాము చేస్తున్న సేవల గురించి వారి వెనుక ఉన్న దాతల కృషి గురించి కొనియాడారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చిత్తరంజన్‌ధర్‌ఉక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రోటరీ కార్యదర్శి టి.విజయకుమార్, చంద్రశేఖర్‌యోగి, గిరీష్, భాష, ఖాదర్‌వలీ, శ్రీరామ్, రోటరాక్ట్ నీలి మురళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నిరుపేదలైన శశికళ కుటుంబానికి జాతీయ మాల మహానాడు బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పల్లి రవివర్మ ఆధ్వర్యంలో క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ .. స్వచ్ఛంద, దాతల సహకారంతో ఈ బియ్యాన్ని అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోవింద్, నవీన్, బాలకృష్ణ , అశోక్, రవీందర్, రామిరెడ్డి, లక్ష్మణరావు, సంజీవరెడ్డి, పుట్టి నర్సింహారావు, జాతీయ మాలమహానాడు జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## పూసుగుప్పలో వైద్యశిభిరం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని మారుమూల పూసుగుప్ప గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న 10 మంది జ్వరపీడితులకు చికిత్సలు నిర్వహించారు. ముగ్గురు గర్భవతులకు పరీక్ష చేసి అవసరమైన మందులు పంపిణీ చేసి తగు సూచనలు చేశారు. ఇద్దరు దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు చికిత్సలు నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో డా.అరవింద్, హెచ్‌ఈవో వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, ఫార్మసిస్టు కనకదుర్గ, ఏఎన్‌ఎం భారతి పాల్గొన్నారు.



## శ్రీసరస్వతి శిశుమందిరంకు వితరణ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్.వీ106ఏ జిల్లా జాయింట్ సెక్రటరి మరియు ఆర్యవైశ్య యువజన సంఘం కార్యనిర్వహణక కార్యదర్శి (ఆర్గనైజింగ్ సెక్రటరి) కేతేపల్లి ప్రవీణ్, భవాని దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని కూనవరం రోడ్డులో గల శ్రీసరస్వతి శిశు మందిరం నందు వెట్ గ్రైండర్, పిల్లలకు స్కూల్ బ్యాగులు, అదేవిధంగా అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇటీవల గోదావరి వరదలకు సరస్వతి శిశు మందిరం ఆవాస విద్యాలయం పూర్తిగా నీట మునగడం జరగడంతో తమ వంతు సహాయంగా నిర్వహించిన కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్, వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ చాటర్ అధ్యక్షులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, అధ్యక్షులు గంటుపల్లి జగదీష్, రాయపూడి రవికుమార్, కంచర్ల వీరభద్రరావు, దోసపాటి మల్లికార్జునరావు, జయశంకర్, శిశు మందిరం ప్రధాన ఆచార్యులు గీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రావణగురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో శ్రావణమాసం చివరి గురువారం సందర్భంగా బాబా వారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వీ.టీ.వీ.రమణారావు, కెల్లా శేఖర్ దంపతులు, కెల్లా ప్రకాష్ దంపతులు, కొండయ్య దంపతులు, బైరెడ్డి, సీతారామారావు, బైరెడ్డి జయవెంకటరమణ, కెల్ల సత్యనారాయణ దంపతులు, పలువురు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# విగ్రహ ఏర్పాటు దారులతో అధికారుల సమావేశం

## ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి



**మధిర, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
అల్లర్లకు , ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు మదఇర పట్టణం, గ్రామాలలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని అధికారులు కోరారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పోలీస్ రెవిన్యూ మున్సిపల్ పంచాయితీరాజ్ అధికారులు గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..... మధిర మున్సిపాలిటీ, మండల పరిధిలోని గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉతనసవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించదలచినవారు ముందస్తుగా పూర్తి బాధ్యతతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సదరు కమిటీ ద్వారా మున్సిపాలిటీ, పంచాయితీ అనుమతి తీసుకోవాలన్నారు. స్వంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు ఆ స్థల యజమాని అనుమతి ఉండాలన్నారు. అలాగే విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుతశ్ శాఖ నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. పైన పేర్కొన్న ప్రతాలన్నింటిని జత చేస్తూ పట్టణంలో, గ్రామాలలో వివిధ కూడళ్ళ వద్ద మండపాలను ఏర్పాటు చేసుకునే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రాకపోకలకు అంతరాయం లేకఉండా చేసుకుంటున్నట్లు, పరిధిలోని పోలీసువారికి తప్పనిరిగా తెలియడంతో పాటు సౌండ్, మైకులను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా నమోదు కాబడి అనుమతించబడిన మండపాలలో మాత్రమే గణేస్ విగ్రహాల ఏర్పాటు చేసుకోవల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. పై నిబందనాలను అనుసరిస్తూ మండపాల పరిధిలో డీజే సౌండ్ సిస్టంలను నవరాత్రులలోనూ ఊరేగింపు సమయాలలో ఉపయోగించకుండా కమిటీ బాద్యత వహించాలని సూచించారు. నవరాత్రులు విజయవంతంగా భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా కమిటీలు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ రాంబాబు, పట్టణ ఎస్సై సోమసతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, రూరల్ హెడ్ కాన్సిస్టెబుల్ సత్యనారాయణ, తదితరులు పట్టణంలోని గణేష్ విగ్రహ ఉత్సవ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శుక్రవారం పూజలతో కిటకిట లాడిన ఆలయాలు

**మధిర,ఆగస్టు 26, ప్రభాతవార్త :**
శ్రావణ మాసపు చివరి శుక్రవారంను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకృతు రాలుగా పూలతో అలంకరించి దర్శన సౌభాగ్యాన్ని కలిగించారు. ఈ ఆలయంతో



పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి



వారి ఆలయంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమార్చనలు పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

## పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బోనకల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :**



బోనకల్ గ్రామ పంచాయితీలోని శుక్రవారం గ్రామ సర్పంచ్ సైదా నాయక్ ఆద్వర్యంలో చేపట్టిన డ్రై డే, ఫ్రైడే ఎంపీడీవో వేణుమాదవ్ పరిశీలించార వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు బృందాలుగా ఏర్పడి గ్రామం మొత్తం తిరుగుతూ డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైదానాయక్, ఉప సర్పంచ్ రాఘవగౌడ్, ఆశావర్కర్లు అంగన్వాడీ టీచర్లు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



**బోనకల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
బోనకల్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించిన బూస్టర్ డోస్ స్ధానిక మండల ఎంపీడీవో వేణుమాదవ్ పరిశీలించారు. బూస్టర్ డోస్‌ను బోనకల్ ఉప సర్పంచ్ రాఘవగౌడ్ తీసుకొన్నారు. అనంతరం బోనకల్ ఎస్టీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో వేణుమాదవ్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైదానాయక్, సీహెచ్‌వో శ్రీనివాసరావు, ఏపీవో వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఏపీఎంసీను సందర్శన

**మధిర, ఆగస్టు 26, ప్రభాతవార్త :**



వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించి అవగాహనలో భాగంగా మధిర మారెనకట్ కమిటీ కర్ణాటకలో పర్యటించింది. ఈ క్రమంలో శుక్రవారం కర్ణాటక రాష్ట్రం విజయపుర ఏపీఎంసీ మార్కెట్ కమిటీ సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు సూపర్‌వైజర్లు దినేష్‌కుమార్, జగదీష్‌కుమార్, సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి



**మధిర, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణకు రానున్న వినాయక చవితి వేడుకల్లో ప్రజలంతా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కోరారు. శుక్రవారం స్ధానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలతో మట్టి విగ్రహాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఉత్తమ మున్సిపల్ చైర్మన్‌గా మొండితోక లత, ఉత్తమ ఎఈగా నరేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంస పత్రాలను అందుకున్న సంగతి విదితమే. ఈ కార్యక్రమంలో భాగంగా లింగాల వారిరువురిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## చిరస్మరణీయుడు సిద్ది వెంకటేశ్వర్లు



**బోనకల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
సీపీఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి,సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన సిద్ది వెంకటేశ్వర్లు చిరస్మరణీయుడని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండలంలోని రాయన్నపేట తూం ప్రకాష్ భవన్‌లో సిద్ది వెంకటేశ్వర్లు సంస్కరణ సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీ కష్టకాలంలో జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ చార్జీల పెంపుకు ప్రజా ఉద్యమాలు నిర్మించిన ఘనత ఆయనదన్నారు. ఉమ్మడి జిల్లాలో భూపోరాటాల ఉద్యమానికి పుట్టకోట, కొత్తగూడెం, పాల్వంచ ఏరియాలో భూపోరాటాలు, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుంచి ఖమ్మం మున్నేరును కలపాలని తదితర ప్రజా ఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారన్నారు. ప్రజా,కార్మిక, కర్షక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళి సిద్ది వెంకటేశ్వర్లు ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ సంస్కరణ సభలో పాల్గొన్న వారిలో సీపీఐ నాయకులు తూము రోషన్‌కుమార్, వల్లబోయిన వీరభద్రం, బొమ్మినేని కొండలరావు, ఏలూరు పూర్ణచందు, తోటపల్లి ఆనందరావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల సొసైటీ లబ్దిదారుల అవగాహన సదస్సు



**బోనకల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామ గొర్రెల సొసైటీ లబ్దిదారుల అవగాహన సదస్సు డా॥ నాగేశ్వరరావు అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా డా॥ నాగేశ్వరరావు మాట్లాడుతూ.... గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ సబ్సిడి గొర్రెలు 2వ విడత సబ్సిడి గొర్రెలను పొందాలని రూ. 1లక్ష 75వేలను ప్రభుత్వం అందిస్తుందని,దానిలో నుంచి లబ్దిదారుడి వాటాగా రూ. 43,750లు లబ్దిదారుల వాటాగా బ్యాంక్ అకౌంట్ ద్వారా తమ ఎకౌంట్ దానితో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కలెక్టర్ ఎకౌంట్ ద్వారా బ్యాంకులో డిపాజిట్ చేయాలని కోరారు. 2వ విడత వచ్చేటువంటి గొర్రెలను అందరు సద్వినియోగం చేసుకొని ఎవరైతే మిగిలిన వారు ఉన్నారో... వారందరూ డిపాజిట్ చేసి గొర్రెలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం అద్యక్షుడు వెంకయ్య, కార్యదర్శి కొండ వివిటరున్నరి, డా॥ నాగేశ్వరరావు, ఇన్‌చార్జీ డా॥ నాగేంద్రదలు లబిద్దదారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీప్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మధిర, ఆగస్టు 26, ప్రభాతవార్త**
మధిర పట్టణ, మండల పరిధిలో వివిధగ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎం ఆర్ఎప్ చెక్కులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు శుక్రవారం పంపిణీ చేశారు. రూ.4,46,000లు విలువ చేసే 11 సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను నేరుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ, మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# మొక్కల సంరక్షణకు ఫీల్డ్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, ప్రభాతవార్త ::*

బృత్‌పల్లిప్రకృతి వనాలు అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు సంరక్షణకు ఫీల్డ్ అసిస్టెంట్లకు బాధ్యతలు అ్పగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పల్లె ప్రగతి కార్యక్రమాలపై ఆర్డీవో, జడ్పీ, ఎంపీడీవో, టీపీఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో బృహత్ పల్లె ప్రకృతి వనాలు 106 ఏర్పాటు చేయాలిన సుండగా 95 ఏర్పాటు చేశామని, మిగిలినవి సెప్టెంబర్ 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో సెప్టెంబర్ 20వ తేదీ వరకు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. గురువారం లక్ష్మీదేవీపల్లి, పాల్వంచ, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు మండలాల్లో అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించామని, అక్కడక్కడ గ్యాప్



ఉందని, గ్యాప్ లేకుండా మొక్కలు నాటాలని తెలిపారు. కొన్ని చోట్ల మొక్కలు ఒరిగి పోయాయని, వాటికి సపోర్ట్‌గా కర్రలు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాల వలన బాగా కలుపు వచ్చిందని, కలుపు తీసి ఎరువులు వేయాలని సూచించారు. డివైడర్ల మధ్యలో గ్యాప్ గమనించామని, రంగురంగుల మల్టీపర్పస్ మొక్కలు నాటి గ్యాప్ లేకుండా చేయాలని తెలిపారు. హరితహారం గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో ఆర్డీవో ద్వారా 38.48 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం నిర్ధేశించగా ఇప్పటివరకు 36.82 లక్షల మొక్కలు నాటారని, మిగిలిన లక్ష్యాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ చర్యలకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో మధుసూదన్‌రాజు, జడ్పీసీఈవో విద్యాలత, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# ఎక్సైంజ్ దాడుల్లో పట్టుబడ్డ టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు

## -దాడుల్లో బయటపడిన బెల్లంపట్టిక, సారాతో సహ బయటపడిన వైనం

*చంద్రుగొండ ప్రభాతవార్త :*



చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీ టేకులబంజర గ్రామంలో గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో మాజీ ఎంపీపీ బాలునాయక్ తనయుడు టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌ప్రకాష్ అడ్డంగా దొరికిపోయాడు. ఆయన ఇంట్లో ఎక్సైంజ్ అధికారులు సోదా చేయగా 80 కేజీల బెల్లం, రెండు కేజీల నాటుసారాతో పాటు పానకం దొరికినట్లు అధికారులు తెలిపారు. దాడుల్లో దొరికిన బెల్లం పట్టిన సారతోపాటు ప్రవీణ్ ప్రకాష్‌ను ఎక్సైంజ్ అధికారలు తీసుకెళ్ళినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల కోసం ఎక్సైంజ్ ఎస్సైతో ప్రభాతవార్త మాట్లాడగా ఫోటోలు వివరాలు తెలపవలసిందిగా కోరడంతో ఫోటోలో పనిలేదు. వివరాలు మాత్రమే చెప్తాం అంటూ తెలుపుతూ అసలు ఆ వార్త రాయకపోయినా పర్వాలేదు మాకు పైనుండి ఒత్తిళ్ళు ఉన్నాంటూ నిర్లక్ష్యంతో సమాచారం ఇవ్వడంలో పలు అనుమానాలు రావడంతో పూర్తి వివరాలు కోసం ఎక్సైంజ్ సీఐకు ఫోన్ చేయగా సీఐ కూడా ఫోన్‌కు స్పందించకపోవడం అనుమానానికి మరింత బలం చేకూరుతుంది.

# రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం అందించాలి

## -వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జ్ సత్యనారాయణ

*కొత్తగూడెం, ఆగష్టు 25, ప్రభాతవార్త ::*

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెట్టుబడి సహాయం అందించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం చుంచుపల్లి మండలం నందా తండాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ భూములను సాగు చేస్తున్న చిన్న,సన్నకారు, మధ్య, కౌలు రైతులకు




పెట్టుబడి సహాయం అందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం యుద్దాన్ని గుర్తించి రైతులను ఆదుకోవలని కోరారు. పెట్టుబడి వ్యాపారాలు నకిలీ వ్యవసాయ విత్తనాలు, రసాయనిక క్రిమిసంహారక మందులను అందజేయడం వలన రైతులు పంటల ఉత్పత్తి క్షీణించి పోతుందని అన్నారు. ఈ విధంగా చేస్తున్న నకిలీ పెట్టుబడి వ్యాపారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వమే నేరుగా బ్యాంకులకు, కలెక్టర్‌లకు దిశానిర్ధేశం చేసి నాణ్యమైన వ్యవసాయ విత్తనాలను రసాయనిక సంహారక మందులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు ధారావత్ మురళీకృష్ణ, యువజన మండల విభాగం అధ్యక్షులు యం.కిరణ్‌కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బి.నివాస్, రైతు విభాగం మండల అధ్యక్షులు హరిప్రసాద్, మండల ఉపాధ్యక్షులు బి.చందర్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లి ఆలయంలో రుద్రహోమం

*పాల్వంచ ఆగస్టు 25 ప్రభాతవార్త*

మండలంలోని జగన్నాథపురం, కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి గురువారం రుద్రహోమం,సువర్ణ పుష్పార్చన పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అభిషేకం చేశారు. అనంతరం ఐదుగురు దంపతులు రుద్రహోమంలో కూర్చున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థానం ఛైర్మన్ మహిపతి రామలింగం, సభ్యులు చింత నాగరాజు, గంధం వెంగళరావు, ఆలయ ఈవో సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా 49 కేంద్రాల్లో కానిస్టేబుల్ పరీక్ష

## హాజరు కానున్న 17,077 మంది అభ్యర్థులు

## అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దుయ - ఎస్పీ డా.వినీత్ జి.

*కొత్తగూడెంక్రైం ఆగస్టు 25 ప్రభాతవార్త*

ఈనెల 28వ తేదీ ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 49 కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా ఎస్పీ డా.వినీత్ జి. ఐపిఎస్ తెలిపారు. గురువారం కేఎస్ఎం కళాశాలలో పరీక్షా కేంద్రాల రీజనల్ కోఆర్డినేటర్స్, ఛీఫ్ సూపరింటెండెంట్స్, అబ్జర్వర్స్, పోలీసు అధికారులతో అవగాహనా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వకు పరీక్ష జరుగుతుందని ఈ రాత పరీక్షకు నోడల్ అధికారిగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు వ్యవహరిస్తారని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పరిధిలోని 39 కేంద్రాల్లో 14,221 మంది, భద్రాచలంలో ఏర్పాటు చేసిన 10 కేంద్రాల్లో 2856 మంది అభ్యర్థులు రాతపరీక్షకు హాజరు కానున్నారన్నారు. 49 మంది పరీక్షా కేంద్రాలకు 49 మంది చీఫ్



సూపరింటెండెంట్‌స, 49 మంది అబ్జర్వర్లుగా వ్యవహరిస్తారన్నారు. ఈ రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు బ్లూ, లేక బ్లాక్ బాల్‌పాయింట్ పెన్‌లను మాత్రమే వెంట తెచ్చుకోవాలన్నారు. అభ్యర్థులు ఎటువంటి సెల్‌ఫోన్స్ కానీ ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ ఖాళీ పేపర్లుకానీ వెంట తీసుకు రావద్దన్నారు. మహిళా అభ్యర్థులు ఎలాంటి ఆభరణాలు ధరించరాదని, హ్యాండ్‌బ్యాగ్, పౌచ్‌లు తీసుకు రావద్దన్నారు. వస్తువులు భద్రపరుచుటకు క్లాక్‌రూమ్‌లు కూడా ఉండవని తెలిపారు. బయోమెట్రిక్ నేపథ్యంలో అభ్యర్థులు చేతివేళ్లకు మెహందీ, టాటూలు లేకుండా చూసుకోవాలన్నారు. ఓఎంఆర్ షీట్స్‌పై అవసర రాతలు, గుర్తులు, మతసంబంధ అంశాలేవి రాస్తే మాల్‌ప్రాక్టీస్ గా పరిగణిస్తారని హెచ్చరించారు. పరీక్షలో నెగిటివ్ మార్కులు ఉన్నందున అభ్యర్థులు సమాధానాలు జాగ్రత్తగా టిక్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ స్వామి, ఐటీ సెల్ నాగరాజు, ఆర్ఐలు సోములు, కామరాజు, దామోదర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# ఈ ఏడాది నుంచి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

*కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

ఈ ఏడాది నుంచి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభిస్తామని, కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం - పాల్వంచకు మధ్యలో 30 ఎకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తున్నామని, పనులు కూడా చురుగ్గాసాగుతున్నాయని అన్నారు. ఇప్పటికే ఫ్యాకల్టీ, నాన్ ఫ్యాకల్టీని కూడా ఏర్పాటు చేసుకున్నామని, మెడికల్ కళాశాలకు కావాల్సిన సామాగ్రిని కూడా ఏర్పాటు చేసుకురన్నామని,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా

సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలో ఒకేఉసారి 8 మెడికల్ కాలేజీలు మంజూరయ్యాయన్నారు. కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చారిత్రాత్మకం అని, మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంతమంతా బాగా అభివృద్ధి చెందుతుందన్నారు.




## నిషేదిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వాడకుండా చర్యలు తీసుకోవాలి

*చంద్రుగొండ, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



నిషేదిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వాడకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోగి కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేదించిందని, ఈ నిషేదం అమలులోకి వచ్చి సుమారు రెండు నెలలు అవుతున్నా మండలంలో పలు కిరాణా దుకాణ దారులు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో తమ వద్దకు వచ్చే వారికి ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను అందిస్తున్నారన్నారు. దుకాణ దారులు, ప్రజలకు అవగాహన కల్పించి జనపనార , గుడ్డ సంచులను వినియోగించేలా చూడాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే ప్రజలకు అవగాహన కల్పించాలని, అదే విధంగా ఎవరైతే ఈ నిషేదిత ప్లాస్టికన వస్తువులను అమ్ముతున్నారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## యూనివర్సిటీ కాన్వకేషన్‌లో త్రివేణి డైరెక్టర్

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులకు 22వ కాన్వకేషన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఛాన్సిలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. అతిథి వక్తగా సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డాఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ ప్రొఫెసర్ సందీప్ వర్మలు పాల్గొన్నారు. ఈ కాన్వకేషన్‌లో సెనెట్ మెంబర్ హోదాలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జదీష్ హాజరయ్యారు. గౌరవ పాలకమండలి సమక్షంలో స్నాతకోత్సవం కన్నుల పండువగా జరిగినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

త్రివేణి పాఠశాలలో మథర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు మథర్ థెరిస్సా జీవిత చరిత్రను వివరించారు. ఆమె చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ స్నాతకోత్సవంలో ప్రియదర్శినికి మూడు బంగారు పతకాలు

*కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



కాకతీయ యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం గురువారం యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ స్నాతకోత్సవంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల 2013 బ్యాచ్‌కు చెందిన బొమ్మకంటి సుజితకు బీఎస్సీ విభాగంలో 1 బంగారు పతకం, 2014 బ్యాచ్‌కు చెందిన గోపిశెట్టి అనూష బీకాం విభాగంలో 2 పతకాలు, మొత్తం మూడు బంగారు పతకాలు సాధించారు. వీరిని గవర్నర్ తమిళిసై, యూనివర్సిటీ వైస్ ఛానల్సర్ తాటికొండ రమేష్‌లు అభినందించారు. ఈసందర్భంగా కళాశా లలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్ బాబు, డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమళ్ల రమేష్, అధ్యాపకులు అభినందించారు.

## పిడికిలెత్తిన విద్యార్థి లోకం...

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలు ప్రారంభం**

**- పాల్గొన్న జాతీయ అధ్యక్షుడు శుభం బెనర్జీ, జాతీయ కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజన్**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రతినిధి లోకం పిడికిలెత్తింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వినాశనకర విధానాలపై సమరశీల పోరాటాలు చేసేందుకు సిద్ధమైందని, ఇందులోభాగంగా జిల్లా కేంద్రంగా మూడు రోజుల పాటు జరగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర తృతీయ మహాసభలు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో విద్యార్థి సమాఖ్య పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కామన్ విద్యావిధానం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు శుభం బెనర్జీ ఉద్ఘాటించారు. దేశవ్యాప్తంగా అందరికీ ఒకే విద్యావిధానం, అదే తమ నినాదమని గళమెత్తారు. కోవిడ్ అనంతరం ప్రజలను ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదని, విద్యా వనరులు లేకుండా పోయాయని, వైద్యం అందని ద్రాక్షగా మారిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజన్, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఆబీర్‌పాషా, జర్పుల ఉపేందర్‌లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## మానత్వం చాటుకున్న ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్

**-వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



గోదావరి వరదలలో సర్వం కోల్పోయిన బూర్గం పహాడ్ మండలంలోని వరద బధితులకు తమ వంతు సాయంగా ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని చింతకుంట, మోతే, నాగినేనిప్రోలు ఎస్సీ కాలనీ ఒక వీధి వాసులకు నిత్యవసర సరుకులు సుమారు 170 మందికి అందజేసారు. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో ఉన్న వరద బాధితులకు సుమారు వందమందికి నిత్యవసర సరుకులు అందజేసారు. కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంపాల కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి నాగేశ్వరావు, పోలినేని శ్రీనివాసరావు, తంగెళ్లపల్లి శ్రీనివాసరావు, ఐటిసి గుర్తింపు సంఘం టిఎన్‌టియుసి చైర్మన్ గల్లా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమాత మథర్‌థెరిస్సా జయంతి

*పాల్వంచ, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని సీ కాలనీ గేట్ వద్ద ఉన్న ప్రాజెక్టు హాస్టల్‌లో విశ్వమాత మథర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్త అధ్యక్షుడు శేఖర్‌బాబు ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కారర్యక్రమంలో విజయకుమారి, శిరోమణి, అలివేలు, మంగ, లీలా, కమల, రేక్మా, నాగేశ్వరరావు, రాం, లచ్చు, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

## వినాయక మంటపాలకు ఉచిత హోమ ద్రవ్యాల పంపిణీ

*చుంచుపల్లి, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం పరిసర ప్రాంతంలో నిర్వహించే వినాయక మంటపాలకు ఆర్‌కే చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా హోమ ద్రవ్యాలను అందజేస్తున్నట్లు చారిటబుల్ ట్రస్టు అధినేత కేవీ రంగాకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. హోమంలో వాడే ద్రవ్యాలతో పాటు ఆవు నెయ్యి, కాషాయధ్వజాల తదితర పూజా సామాగ్రిని అందిస్తామని, కమిటీ వారు తమ ఫోటోతో పాటు పూర్తి వివరాలను 9908711937 నంబర్‌కు వాట్సాప్ చేయాలని, సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉచిత హోమద్రవ్యాలు పంపిణీ ఉటుందని అన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీలకు త్రీటౌన్ పోలీసుల సూచనలు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

గణేష్ మంటపాల ఏర్పాటుకు అధికారుల అనుమతి తప్పనిసరి అని, మంటపాల్లో ఏది జరిగినా అది కమిటీ సభ్యులే బాధ్యత వహించాలని కొత్తగూడెం త్రీటౌన్ సీఐ అబ్బయ్య అన్నారు. శుక్రవారం ఆయన మంటపాల నిర్వాహకులతో పలు సూచనలు చేశారు. గణేష్ మంటపాల ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, విగ్రహం ప్రతిష్టించే వారు అధ్యక్షుడి పేరు, ఫోన్ నంబర్లు, కమిటీ సభ్యుల వివరాలు తెలియజేయాలని, మైక్ పర్మీషన్, ఊరేగింపు పర్మీషన్లు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ, విద్యుత్‌శాఖల అనుమతి తీసుకొని ఆ తరువాత పోలీసుల అనుమతి పొందాలని, మంటపాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో సాధారణ ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతీ మంటపం వద్ద 24 గంటలకు ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలని, రాత్రి 10 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ మైక్‌లు వాడవద్దని అన్నారు.

# గురుకుల సంక్షేమ హాస్టల్‌ల సంక్షోభంలో ఉన్న హాస్టల్‌లా...?

## సమస్యలకు నిలయం ప్రభుత్వ హాస్టల్‌లు

## ఎవరేమన్నా మా తీరు మార్చుకోం అధికారులు

***తిరుమలాయపాలెం,ఆగస్టు 22, ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్ధుల కోసం రూ. కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుంటే సంబంధిత అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో విద్యార్ధులకు ఆ ఫలాలు ఉండటం లేదని అర్ధమౌతుంది. మండల పరిధిలోని మాదిరిపురం గిరిజన గురుకుల బాలుర వసతి గృహంలో కుళ్ళిన కూరగాయలు, పురుగులతో కూడుకున్న బోజనాన్ని పెడుతున్నారని పిల్లలే పాఠశాలను, హాస్టల్‌ను బహిష్కరించి రోడ్డుపైకి వచ్చి సుమారు 5కిలోమీటర్ల పాటు కాలినడకన మండల కేంద్రం ని వచ్చేక్రమంలో స్ధానిక ఎమ్మెల్యే అధికారులను అలెర్ట్ చేయటంతో స్పందించిన అధికారులు పిల్లలను తీసుకెళ్ళి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆయన 2వ రోజు అధికారుల తీరు మారలేదు. అదే నీల్ల చారు,కుళ్ళిన కూరగాయాలు, పురుగులు అన్నంతో 2వ రోజు కూడా విద్యార్ధులకు భోజనంపెట్టి హాస్టల్ అధికారుల పని తీరు





మరోసారి నిరూపించుకున్నారు. హాస్టల్‌లో విద్యార్ధులతోనే భోజనం సప్లై చేస్తున్నారు. రూ. లక్షల ప్రజాసొమ్మును జీతాలుగా తీసుకఉంటూ గిరిజన విద్యార్ధులతో పని చేయంచడం ఎంత వరకు న్యాయమని వివిధ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. నిరుపేద పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న విద్యను అభ్యసించడానికి తల్లిదండ్రులను వదిలి నమ్మకంతో చదువు కోసం గిరిజన హాస్టల్‌లో చేరితే అధికారులు మాత్రం వారి పనితీరు మారట్లేదు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను గత నెల 29నఖమ్మం నగరంలోని శారద ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం నుండి మండలంలోని మాదిరిపురం వద్ద నూతనంగా నిర్మించిన పాఠశాల సొంత భవనంలోకి మార్చారు. ఇక్కడికి మార్చిన దగ్గర నుండి పాఠశాల అక్రమాలకు నిలయంగా మారి విద్యార్ధులు వెతలు మొదలయ్యాయని ప్రభుత్వ మెనూ ప్రకారం బోజనం వడ్డించకఉండా నితనయం ఒకే రకమైన టిఫిన్, కూర, పురుగులు పట్టిన భోజనం, నీళ్ళ చారు అందిస్తున్నారన్నారు. పురుగుల అన్నం,నీళ్ళ చారుతో ఆహారాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్ధులు తరగతులను బహిష్కరించి ఆందోళన చేసూనత మూకుమ్మడిగా రోడ్డు ఎక్కి నిరసనగా చంద్రుతండా వరకు పాదయాత్ర చేశారు. దీనికి తోడు వారానికి 3సార్లు పెట్టాల్సిన గుడ్డు, అరటి పండును సైతం కుదించి నెలకు 3సార్లు పెడుతున్నారని వాపోయారు. అరటి పండ్లు సైతం కుళ్ళిపోయినవి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల అక్రమాలకు నిలయంగా మారింది. హాస్టల్ మొత్తం అపరిశుభ్రంగా, మురుగు వ్యర్ధాలు, దోమలతో దుర్వాసన వెదజల్లుతుంది. కిటికీలకు, తలుపులకు సరైన డ్రైనేజీవ్యవస్థ లేకపోవడంతో దోమలు, ఈగలేఉ విపరీతంగా వ్యాపిస్తున్నాయి. చుట్టూ బురద, దుర్గంధంతో ముక్కులు




పగిలిపోతున్నాయి. మెనూలో వాడే కూరగాయలు కుళ్ళిపోయి వాసన వెదజల్లుతున్నాయి. ఇటీవల సుమారుగా 30మందికి పైగా విద్యార్ధులు జ్వరం,విరోచనాలతో బాధపడుతూ మంచం పట్టారు. తరగతుల నిర్వహణ సైతం ప్రణాళిక బద్దంగా లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల అభివృద్దికి పెద్దపీట వేస్తూ రూ. కోట్లను ఖర్చుచేస్తుంటే అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించడంతో విద్యార్ధులు నానాకష్టాలు పడుతున్నారన్నారు. గతంలో విద్యార్ధులు పలుమార్లు పాఠశాలలో నిరసన వ్యక్తం చేసిన మార్పు రావడం లేదన్నారు. ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ వార్డెన్ ప్రమీల కమిషన్లకు కక్కుర్తి పడి కూరగాయలు,గుడ్లు, పండ్లు సరఫరా చేసే టెండర్ నిర్వహకులతో కుమ్మక్కయ్యారని, అందుకే విద్యార్ధులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్ధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బంది పైచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్‌ని డిమాండ్ చేస్తున్నారు. గిరిజన స్దలాలను పరిశీలించిన సీపీఎం న్యూడెమొక్రసీ నాయకులు సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాడు రమేష్, పీడీఎస్ జిల్లా నాయకులు మస్తాన్, విద్యార్ది సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె సుబహాన్, గొర్రెపాటి మల్లేష్, ప్రగతిశీల ప్రజాస్వామ్యవిద్యార్ది సంఘం పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా నాయకులు రాచబంటి ఉపేందర్, బుర్ర తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై పోలీస్ ఉక్కుపాదం

## అక్రమార్కుల గుండెల్లోనిద్రపోతున్న పోలీస్ బాసులు

## ఏసీపీ, సీఐ, ఎస్సైల ఆధ్వర్యంలో నిత్యం మున్నేటి పర్యవేక్షణ

## కకళ్ళ వికాలమౌతున్న రాకాసులు

## ఖాకీ బాసులు పనితీరుపై ప్రశంసలు

***చింతకాని,ఆగస్టు 25, ప్రభాతవార్త :***

రాజులు తలుచుకుంటే దెబ్బలకు కొదువేముంది అనే చందంగా శాంతి భద్రతలను కాపాడటమే కాకుండా నేరాలను నియంత్రించి ప్రజా క్షేమాన్ని కోరుకుని ఎంతటి అక్రమమైన నివారించే శక్తి పోలీస్‌కే దుక్కుతుందని నానుడు. నిజాన్ని చింతకాని మండలంలో పోలీసులు నిరూపిస్తూ తనదైన ముద్ర వేసుకుంటున్నారు. నిత్యం మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపడంతో అక్రమ వ్యాపారస్తులు కకల వికాలమౌతున్నారనడంలో సందేహం లేదనిపిస్తుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలో చిన్నమండవ నుంచి నిత్యం వందల





సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా రవాణాచేస్తున్నారు. ఇలాంటి అక్రమంగా రవాణా చేసే ఇసుక రాకాసులను నియంత్రించేందుకు వైరా ఏసీపీ రెహమాన్ ఆదేశాలతో సర్కిల్ ఇన్సిపెక్టర్ తాటికొండ సురేష్, ప్రత్యేక చొరవతో సబ్ ఇన్సిస్పెక్టర్ పొదిల వెంకన్న నిరంతరం రాత్రింబవళ్ళు పెట్రోలింగ్ నిర్వహించడమే కాకుండా ప్రతిరోజు చిన్నమండవ మున్నెటిని, నది పరిహాక ప్రాంతాలలో మాటు వేసి అక్రమాన్ని నియంత్రించేందుకు పావులు కదుపుతున్నారు. వారం రోజులలో విడతల వారీగా ఏసీపీ ఒకరోజు వస్తే సీఐ మరొక రోజు, మరో 3రోజులు ఎస్సై ఇలా పెట్రోలింగ్, చేయడమే కాకుండా వీరితోపాటు నిత్యం పోలీస్ సిబ్బందిని ఆ తరహాలో డ్యూటీ వేస్తున్నారంటే ఏ స్ధాయిలో ఇసుక అక్రమ రవాణాన్ని పూర్తిగా నివారించేందుకు పోలీసుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి చూస్తే అర్ధమౌతుంది. ఆ విధంగా కాకుండా వీరితో పాటు రెవిన్యూ శాఖను కూడా సమన్వయం చేసుకుంటూ ఇసుక అక్రమ వ్యాపారాన్ని అదుపు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సమయం ఎప్పుడు అనేది కాకుండా పగలైనా, అర్ధరాత్రి అయినా సరే సమయాన్ని సైతం లెక్కచేయకుండా ఇసుక వ్యాపారాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఖాకీ బాసులు పూనుకోవడంతో ఇసుక వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. రాజకీయ చైతన్యం కలిగినటువంటి ఈ మండలంలో శాంతి భద్రతలతో పాటు,నేరాలను, పలు రకాల హింసాత్మక ఘటనలతో నిత్యం బిజీబిజిగా క్షణం తీరిక లేకఉండా ఉంటే పరిస్దితులు లేకపోలేదు. అయినప్పటికి ఇసుక అక్రమ రవాణాన్ని స్పెషల్ టాస్క్‌గా తీసుకొని ఈ తరహాలో పనిచేయటం మండలంలో పలువురు అభినందిస్తున్నారు. ఇదిలా ఉండగా అత్యవసర పరిస్దితులలో ఉపయోగించే వంద డయల్ కాల్ సేవల్లో కూడా స్ధానిక పోలీస్‌లు స్పందిస్తున్న తీరుపై శభాష్ అనిపించుకుంటున్నారు. అంతే కాకుండా మండలంలో అనేక గ్రామాల్లో రాత్రి, పగలు నిరంతరం గస్తీ తిరుగుతూ ఎక్కడ ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తున్నారు. ఒకవైపు దొంగలకు,మరోవైపు అక్రమార్కులకు గుండెల్లో పోలీస్ బాసులు నిత్రపోతున్నారనేది జగమెరిగిన సత్యంగా స్పష్టంగా కనిపిస్తుంది.

# నేడు ఛలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

## - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జేఏసీ నాయకుల పిలుపు

***మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25:***




సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 26న సాయంత్రం 4గంటలకు పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిర్వహించే ఆందోళనకు పెద్దఎత్తున కాంట్రాక్టు కార్మికులు తరలిరావాలని మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలపునిచ్చారు. మణుగూరు ఏరియాలో గురువారం వారు ఆయా డిపార్ట్‌మెంట్లు, గనుల వద్ద నిర్వహించిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ ఆందోళన కార్యక్రమానికి పెద్దఎత్తున కాంట్రాక్టు కార్మికులు తరలిరావాలని కోరారు. జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల శ్రీను, ఎండీ గౌస్, ఎం.మంగీలాల్, శ్రీనివాసరావు, గురుమూర్తి, అన్నపూర్ణ, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

***భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :***

భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఐపీఎస్ సూచనల మేరకు భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ ఏరియాలో తెల్లవారుజామున భద్రాచలం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి, ఎస్సై మధుప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై నాగేశ్వరరావులు సిబ్బందితో కలిసి సుమారు 150 ఇండ్లు, 30 వాహనాలు తనిఖీ చేసి సరైన పత్రాలు లేని, చలాన్లు చెల్లించని నెంబర్ ప్లేట్లు ధరించని వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఒకరి వద్ద నుండి గుట్కా ప్యాకెట్లును స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాలు, సైబర్ క్రైం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 50 మంది పోలీసులు పాల్గొన్నారు.




## బీజేపీ వరంగల్ సభను జయప్రదం చేయండి

### - బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి

*ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం, ఆగస్టు 26:*




వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 27వ తేదీన జరిగే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఆ సభలో తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు జీపీ నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. బండి సంజయ్‌కుమార్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని, అది చూసి తట్టుకోలేనటువంటి టీఆర్ఎస్ ప్రభుత్వం పాదయాత్రను ఆపటం కోసం అనేక కుట్రలు చేసిందని ఆరోపించారు. అయినప్పటికీ రాష్ట్ర హైకోర్టు పాదయాత్ర నిర్వహించుకోవచ్చని తీర్పునివ్వడం శుభపరిణామం అని అనానరు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుమార్తె ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుపోయారని ఆమె వివరించారు. దాని నుంచి తెలంగాణ ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం విద్వేషాలు రెచ్చగొట్టే మునావర్ పరుకిని హైదరాబాద్ పిలిపించారన్నారు. వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను తమ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ... టీఆర్ఎస్ నాయకులు తమ్మినేని కృష్ణయ్య హత్య దారుణమని రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని అనటానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని, ఇంకా అరెస్టు చేయనటువంటి వారిని పోలీస్‌శాఖ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇది పూర్తిగా రాజకీయ హత్య అని హత్యలో పాల్గొన్న వారు సీపీఎం నాయకులు అని జిల్లా పోలీస్ అధికారులు చెప్పడం మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ కలిసి పోటీ చేయడం విచిత్రంగా ఉందన్నారు. టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు హత్యకు గురైతే ఇంత వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం కేవలం మునుగోడు ఎన్నికల్లో సీపీఎం పార్టీ ఓట్ల కోసమేనని అన్నారు. భారతీయ జనతాపార్టీ కార్యకర్తల పార్టీ అని కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. సాయిగణేష్ ఆత్మహత్య చేసుకొని చనిపోతే కేంద్ర హోంమంత్రి అమీషా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని ఏ విధంగా స్పందించారో జిల్లా ప్రజలందరూ చేశారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు సమ్మె ఉదయ ప్రతాప్, జిల్లా కో ఇంచార్జ్ విద్యాసాగర్ రెడ్డి, గంటేల విద్యాసాగర్, నంబూరు రామలింగేశ్వరరావు, శ్యాం రాథోడ్, మందా సరస్వతి, గుగులోత్ నాగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వర్లు, చిలువేరు సాంబశివరావు, అనంతు ఉపేందర్‌గౌడ్, కోటమర్తి సుదర్శన్, దొడ్డా అరుణ, చావా కిరణ్, రవి రాథోడ్, నెల్లూరు కోటేశ్వరరావు, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 1553 ఆసరా పెన్షన్‌లు మంజూరు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్‌లను మంజూరు చేసింది. అందులో భాగంగా దుమ్ముగూడెం మండలానికి 1553 మందికి ఆసరా పెన్షన్‌లు మంజూరు అయినట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి విలేకర్లకు తెలిపారు. ఇందులో వితంతువులు, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఉన్నారని ఆయన తెలిపారు.

**-రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు ..టిఆర్ఎస్**

దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా 1553 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్‌లు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దుమ్ముగూడెం టిఆర్ఎస్ మండల కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులకు సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం

### ఇళ్ల స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలి

### సీఎం కేసీఆర్, అల్లం చిత్ర పటాలకు పాలాభిషేకం

### ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

*ఖమ్మం ప్రభాతవార్త, ఆగష్టు 26*

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యను సీఎం కేసీఆర్, టయూడబ్ల్యూజే నాయకత్వం చేసిన కృషి వల్లే సుప్రీంకోర్టు జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు, యూనియన్ గౌరవ సలహాదారు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. సుప్రీం కోర్టులో ఉన్న కేసును ఎలాగైతే పరిష్కారం చేశారో ఆ విధంగానే జిల్లాలో ఉన్న అర్హులైన ప్రతీ జర్నలిస్ట్‌కూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎలాగైతే ముందుండి ఉద్యమం నడిపారో ఆ విధంగానే అల్లం నారాయణ, ఎమ్మెల్యే నక్రాంతి కిరణ్‌లు సీఎం కేసీఆర్ చొరవతో సుప్రీం కోర్టు ధర్మాసనం ముందు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ఆవశ్యకతను తెలియజేశారని అన్నారు. జర్నలిస్టులకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం అభినందనీయమని, అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే జీఓ జారీ చేసి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారరు.



ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజు, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు కొత్త యాకేశ్, శెట్టి రజనీకాంత్, గుద్దేటి రమేష్‌బాబు, కేవీ మందడపు రమణ, అమరవరపు కోటేశ్వరరావు, కేవి, ముత్యాల కొటేశ్వరరావు, సంతోష్, కొరకొప్పుల రాంబాబు, కంచర్ల శ్రీనివాస్, చక్రవర్తి, చిర్ర రవి, తిరుపతిరావు, గోపి, జీవన్‌రెడ్డి, మనం శ్రీనివాస్, రోసి రెడ్డి, మహేష్, రవిశంకర్, పానకాలరావు పాల్గొన్నారు.

## సింగరేణిలో రూ. 1500 కోట్ల దుర్వినియోగం అవాస్తవం

### కలెక్టర్ ఖాతాకు రూ. 197 కోట్లు డిఎంఎఫ్‌టి నిధులు జమ

### రైల్వే లైన్‌కు రూ. 1000 కోట్లు ఖర్చు చేశాం

### విలేకరులతో సింగరేణి డైరెక్టర్‌లు చంద్రశేఖర్, బలరాం

*సత్తుపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త:*




సింగరేణి సంస్థ ద్వారా వస్తున్నటువంటి ఆధాయం వివిధ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో రూ. 15 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ పలు విమర్శలు రావడం అవాస్తవమని, సింగరేణి ద్వారా ఇప్పటి వరకు కలెక్టర్ ఖాతాకు రూ. 197 కోట్లు డిఎంఎఫ్‌టి (డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ట్రస్ట్) కి నిధులు జమ చేయడం జరిగింది డైరెక్టర్ ఆపరేషన్ అండ్ (ఫా డబ్ల్యూ) ఎస్. చంద్రశేఖర్, ఎన్ బలారం (ఫైనాన్స్ అండ్ పీపీ ) ఆరోపణలు కొట్టి పరేశారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎస్ఆర్ మరియు రిమిడియేషన్ ద్వారా సత్తుపల్లి ఏరియా పరిసర ప్రాంతాలలో ఖర్చు చేసినటువంటి నిధులు అభివృద్ధి పనులను విలేకరులకు వివరించారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీ , కిష్టారం ఓసీ నుంచి ప్రతి ఏడాది 120 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి అవుతుందని, దీని ద్వారా రూ. 100 కోట్ల రూపాయల ఆధాయం వస్తుందని, సెంట్రల్ గవర్నమెంట్ నార్స్ ప్రకారం 2015 లో వచ్చిన యాక్టు ప్రకారం డీఎంఎఫ్‌టీ కింద ఏడాదికి రూ. 100 కోట్లు కలెక్టర్ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని వారు అన్నారు. కలెక్టర్ ఖాతాకు జమైన డిఎంఎఫ్‌టీ నిధులు కలెక్టర్ అనుమతితో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తారని వారు అన్నారు. సీఎస్ఆర్ రిమిడియేషన్ ద్వారా రూ. 9. 2 కోట్ల రూపాయలు సత్తుపల్లి ఏరియాలో సింగరేణి ద్వారా పరిసర గ్రామాలలోని రోడ్లు, డ్రైనేజీలు, బోర్ వెల్స్, మెడికల్ క్యాంపులు, ఆర్ ఓ ప్లాంట్‌లు, లారీ టార్పలిన్ కవర్స్, ఆక్సీజన్ సిలిండర్లు, కమ్యూనిటీ హాల్, బంజర నుంచి సత్తుపల్లి వరకు రోడ్ల మరమ్మతులకు ఖర్చు చేయడం జరిగిందని చంద్రశేఖర్, బలరాంలు వివరించారు. అదే విధంగా కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు 57 కి. మీటర్ల బొగ్గు రవాణా కోసం సింగల్ రైల్వే ట్రాక్ నిర్మాణానికి సింగరేణి సంస్థ రూ. 1000 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వారు వివరించారు. సీఎస్ఆర్ మరియు సేఫ్ ఫండ్ రూ. 65 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ. 37 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, ప్రతి ఏటా సీఎస్ఆర్ నిధులు నుంచి రూ. 5 కోట్ల నుంచి 10 కోట్ల వరకు సింగరేణి పరిసర ప్రాంత గ్రామాల ప్రజల అభివృద్ధి కోసం వివిధ పథకాల కింద ఖర్చు చేయనున్నట్లు చంద్రశేఖర్, బలరాంలు తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా వచ్చినటువంటి ఆధాయం ఇప్పటి వరకు డిఎంఎఫ్‌టీ ద్వారా కలెక్టర్ ఖాతాకు రూ. 197 కోట్లు మాత్రమే జమ చేశామని, రూ. 1500 కోట్ల నిదులు దుర్వినియోగం అయ్యాయన్న మాట అవాస్తమని డైరెక్టర్‌లు కొట్టి పారేశారు.

**బాంబ్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లకు న్యాయం చేస్తాం :**

జేవీఆర్, కిష్టారం ఓసీలలో బొగ్గు వెలికితీత కోసం ఉపయోగిస్తున్న బాంబ్ బ్లాస్టింగ్ వల్ల పరిసర గ్రామాల ఇళ్లు దెబ్బతిన్న ఇళ్ల కుటుంబాల వారికి సమాజిక బాధ్యతలో భాగంగా వాస్తవంగా దెబ్బతిన్న ఇళ్లను గుర్తించి బాధిత కుటుంబాల వారికి న్యాయం చేస్తామని సింగరేణి డైరెక్టర్‌లు హామీ ఇచ్చారు. ఇటీవల బ్లాస్టింగ్‌ల వల్ల దెబ్బతిన్న ఇళ్ల బాధితులకు ఇంటికి రూ. 10లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయాన్ని విలేకరులు డైరెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లగా, సింగరేణి నామ్స్‌లో డబ్బులు ఇచ్చే విధానంలేదని, ఇటీవల రేజర్లలో దెబ్బతిన్న ఇళ్లను గుర్తించి వారికి న్యాయం చేశామని, అదే తరహాలో ఇప్పుడు వెంగళరావు నగర్, ఎన్టీఆర్‌నగర్, రేజర్ల, బీసీ కాలనీ, కొత్తూరు, కిష్టారం, ఎస్సీ, బీసీ కాలనీలలోని ఇళ్లు వాస్తవంగా దెబ్బతిన్నాయా లేదా అని సర్వే చేసి రెండు నెలలలోపే వారికి న్యాయం చేస్తామని డైరెక్టర్‌లు వారికి హామీ ఇచ్చారు. అదే విధంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ నుంచి కిష్టారం వై జంక్షన్ వరకు డివైడర్‌ను ఏర్పాటు చేయాలని, బొగ్గు రవాణా కోసం 600 లారీలు నిత్యం కొత్తగూడెంకు బొగ్గు రవాణా చేస్తూ ఉపాధి పొందుతున్నారని, రైలు ద్వారా బొగ్గు రవాణా చేయడం వల్లలారీల యజమానులు ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని, వారికి అవకాశం కల్పించాలని డైరెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అ దే విధంగా కిష్టారం పంచాయతీ పరిధిలోని

సమంతా కంపెనీ పంచాయతీకి చెల్లించాల్సి న రూ. 10 లక్షలు, ఇంటి పన్నులు, చెల్లించాల్సి ందిగా నోటీసులు జారీ చేశారని, సింగరేణి డైరెక్టర్ దృష్టికి విలేకరులు తీసుకెళ్లగా అట్టి నిధులను సింగరేణి పంచాయతీకి చెల్లిస్తుందని, డైరెక్టర్‌లు తెలిపారు. సమావేశంలో జీఎం (సీపీ అండ్ పీ) సీహెచ్. నర్సింహారావు, జీఎం కొత్తగూడెం ఏరియా జక్కం రమేష్ బాబు, జీఎం (సివిల్ ) రమేష్‌బాబు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ వి. హన్మంతరావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఎస్‌సీసీఎల్) శశిధర్‌రాజు, జేవీఆర్ ఓసీ పీఓ ఎస్. వెంకటాచారి, కిష్టారం ఓసీ పీవో నర్సింహారావు, ఎస్ఓటూ జీఎం ఆర్. నారాయణరావు, ఏజీఎం (సివిల్) సూర్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, డిజిఎం (ఐఇ)యోహన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, ఎస్టేట్ అధికారులు శెట్టిగుప్తా, బుడగం రామకృష్ణ, వెల్ఫేర్ అధికారులు దేవదాస్, విజయ్‌సందీప్ ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడించిన కాంట్రాక్టు కార్మికులు**

**-కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు వెంటనే సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకోవాలి**

**-సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు26:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్22 గెజిట్ విడుదల చేసి సింగరేణిలో అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరులో పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్టు కార్మికులు భైఠాయించి ఆందోళన నిర్వహించారు. అనంతరం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావుకు వినతి పత్రం అందజేశారు. తొలుత అంబేద్కర్ సెంటర్‌నుంచి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి ఆధ్వానంగా ఉందన్నారు. కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికైన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, సింగరేణి సంస్థ యాజమాన్యం సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు, ఓబీ వర్కర్లు సెప్టెంబర్ 9 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు ఎం. నాగేశ్వరరావు, బి. మధు, ఆర్. మధుసుదన్‌రెడ్డి, ఎండీ గౌస్, జి. నాగేశ్వరరావు, గద్దల శ్రీను, ఆర్. లక్ష్మీనారాయణ, అక్కి నర్సింహారావు, వెలగపల్లి జాన్, మంగీలాల్, భద్రం, పెద్ద ఎత్తున కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**వినాయక ఉత్సవాలలో డిజే,పటాసులు నిషేధం**

**అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి**

**సిఐ.ముత్యం రమేష్**

*మణుగూరు రూరల్,ఆగస్టు 26 (ప్రభాతవార్త):*



ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయంగా వినయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని మణుగూరు సిఐ.ముత్యం రమేష్ తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాలు ఏర్పాటు సమయంలో జాగ్రత్తలు వాహించాలని ప్రజలకు,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమీటీల నిర్వాహకులు మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా గాలి,వర్షాలకు మండపాలు కూలకుండా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు చూడాలన్నారు. మండపాలలో అధికారికంగా విద్యుత్ ఏర్పాటు చేసుకునేలా సంబంధిత విద్యుత్ అధికారుల అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. బలవంతంగా డబ్బులు సేకరణ చేయరాదని,మండపాల వద్ద టపాసులు,పేలుడు వస్తువులు ఉంచరాదన్నారు. రాత్రి వేళల్లో తప్పని సరిగా ఒకరిని మండపం వద్ద కాపలాగా ఉంచాలన్నారు. నిమర్జనం రోజు.. డిజేలు,బాణా సంచాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించ వద్దని పోలీస్‌శాఖ నిషేధం విధించడమే కాక కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. మండపాల పరిసరాలలో మద్యం, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా కమీటీ నిర్వాహకులు చర్యలు చేపట్టాలన్నారు. స్థానికులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టం వినియోగించాలన్నారు. భారీ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండల ప్రజలు సహకరించాలని సిఐ.ముత్యం రమేష్,ఎస్సైలు రాజ్‌కుమార్,పురుషోత్తంలు కోరారు.

## స్పందించని ప్రభుత్వం..

**-మోకాళ్లపై నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు**

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 26 (ప్రభాతవార్త):*



గత 33 రోజులుగా మణుగూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎండనకా,వాననకా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడంతో వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘ అధ్యక్షులు సాలయ్య మాట్లాడుతూ.. రోజుల తరబడి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. వీఆర్ఏల దీక్షలపై ప్రభుత్వం స్పందించాలని, సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్స్ ,ప్రమోషన్లు, 55 సంవత్సరాలు పైబడ్డ వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం వెంటనే ఉత్వర్వులు జారీ చేయాలని తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనిల్,వెంకటేశ్వర్లు,భాగ్యలక్ష్మీ,స్వప్న,నర్సయ్య పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



మండలంలోని చిరుమళ్ల గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.పర్షియానాయక్ ఆద్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించి 76 మంది విద్యార్థులను పరీక్షించగా అందులో అందులో 6 గురు విద్యార్థులకు జ్వరం ఉన్నట్లు నిర్ధారించి వారికి రక్తపరీక్షలు నిర్వహించగా అందరికి సదారణ జ్వరంగా తేలిందని తెలిపారు.వారికి మందులు పంపిణీ చేశారు.అదే విధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు,పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.ఫ్రైడే డ్రైడే మరియు ఆంటీలార్వాల్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు జగన్,ఎంటీఎస్ అరుణ్‌బాబు,ఏఎన్ఎమ్ రమాదేవి,తధితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో వైభవోపేతంగా కుంకుమార్చన పూజలు

*మణుగూరు రూరల్,ఆగస్టు 26 (ప్రభాతవార్త):*



మణుగూరు మండల కేంద్రంలోని సిఎస్‌పి కాటా, సివిల్ ఆఫీస్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు,వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి పూజలు చేశారు. ఆఖరి శ్రావణ శుక్రవారం అవడంతో ఉదయం నుంచే అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వాటర్ స్పోర్ట్స్ అకాడమీ నందు ప్రవేశం కొరకై డివిజన్ స్థాయిలో బ్యాటరీ టెస్ట్

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*

కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ ఆదేశానుసారం హైదరాబాదు నందు గల వాటర్ స్పోర్ట్స్ అకాడమీ నందు ప్రవేశం కొరకై 5వ తరగతి చదువుతున్న బాల, బాలికలకు ఐటిడిఏ భద్రాచలం పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల బాల, బాలికల నుండి డివిజన్ స్థాయిలో బ్యాటరీ టెస్ట్ నిర్వహించి, బాల, బాలికలను ఎంపిక చేయడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ నందు, నాలుగు ఏటిడిఒ పరిధిలోని డివిజన్ నందు ఐదవ తరగతి బాల, బాలికలకు సెప్టెంబర్ రెండవ తారీఖు నాడు భద్రాచలం డివిజన్లో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు, దమ్ముపేట డివిజన్లో ఎహెచ్ఎస్ పార్కల గండి నందు, ఇల్లందు డివిజన్ నందు ఏహెచ్ఎస్, బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాల యందు, ఖమ్మం డివిజన్లో ఏహెచ్ఎస్ ఊసిరికాయలపల్లి పాఠశాల యందు, బ్యాటరీ టెస్ట్ ద్వారా వాటరన స్పోర్ట్స్ అకాడమీలకు ఎంపికలు జరుగుతాయని ఆయన అన్నారు. డివిజన్లో ఎంపికైన విద్యార్థుల తిరిగి జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 9వ తేదీన జరిగే ఎంపికలకు హాజరువుతారని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన బాల, బాలికలు ఐదవ తరగతి చదువుతున్న వారు ఆయా డివిజన్లలో జరిగే ఎంపికలకు నిర్వహించు బ్యాటరీ టెస్ట్‌కు సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని కోరుతూ, ఎంపికలు మెరిట్ ప్రకారం జరుగుతాయని ఆయన అన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో సైకిళ్ళు వితరణ

*సారపాక, (ప్రభాతవార్త ::*

ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారి ఆధ్వర్యంలో స్థానిక సారపాక గాంధీనగర్‌కు చెందిన ఐదుగురు పేద విద్యార్థినిలకు శుక్రవారం సైకిళ్ళను అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు టి.ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ .. రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా బాలికల ఉన్నతికి చేస్తున్న సేవల గురించి అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్, హరినారాయణ్, షేక్‌బాషా, గోవిందరావు, బసప్ప రమేష్, రోటరాక్టర్స్ ఖాదర్‌వలి, వెన్సన్‌లాస్, మన్మధరావు, నీలి మురళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల కమిటీ నియామకం

*నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త*

నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కమిటీని ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి చేతుల మీదుగా నర్సంపేట ఓబీసీ మండల అధ్యక్షునిగా భాషబోయిన శీను, ఉపాధ్యాక్షులుగా తండ శ్రీధర్, ఇండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శులుగా నిమ్మల శ్రీనివాస్, గుళ్ళ ప్రదీప్, సహాయ కార్యదర్శిగా గడ్డం వేణుగోపాల్, కోశాధికారిగా గన్నోజు రవీందర్ చారి, కార్యవర్గ సభ్యులుగా గడ్డం సారంగంలను నియామిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యలు పెండం రామాన ంద్, నర్సంపేట నియోజక వర్గ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ ఉమార్, ములకల వినోద సా ంబయ్య, ముగ్ధపుర ం ఎంపీటీసీ సభ్యలు చీకటి స్వరూప, ఒదయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగ్రె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సీని తనిఖీ చేసిన డిఈఓ రాజేందర్

*చిట్యాల, ఆగస్టు 26, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం(ఎమ్మార్సీ)ని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో నిర్వహించబడుతున్న బయోమెట్రిక్ మరమ్మతుల పనులను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులు, విద్యార్తులకు ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలుపరుస్తున్న నేపథ్యంలో డిఈఓ పర్యటనకు ప్రాధాన్యతను సంతరించుకుంది. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని సుమారు 67పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు పరిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మరమ్మతుల అనంతరం పాఠశాలల్లో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వెంకట్రావుపల్లి(సి) ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అభ్యసన ప్రగతిని సమీక్షించారు. ఆయన వెంట ఎంఈఓ కోడిపాక రఘుపతి, ఉపాధ్యాయులు నవత, సిఆర్‌పిలు, ఎంఎల్ఎస్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నేడు జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*

వరంగల్ హన్మకొండలో శనివారం జరిగే బీజేపీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఆ సభలో తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు జీపీ నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. బండి సంజయ్‌కుమార్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని, అది చూసి తట్టుకోలేనటువంటి టీఆర్ఎస్ ప్రభుత్వం పాదయాత్రను ఆపటం కోసం అనేక కుట్రలు చేసిందని ఆరోపించారు. అయినప్పటికీ రాష్ట్ర హైకోర్టు పాదయాత్ర నిర్వహించుకోవచ్చని తీర్పునివ్వడం శుభపరిణామం అని అనానరు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుమార్తె ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుపోయారని ఆమె వివరించారు. దాని నుంచి తెలంగాణ ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం విద్వేషాలు రెచ్చగొట్టే మునావర్ పరుకిని హైదరాబాద్ పిలిపించారన్నారు. వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను తమ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సోమ సుందర్, ఆకుల నాగేశ్వరరావు, పూనెం బిక్షపతి, నాగ స్రవంతి, భూక్యా ప్రసాద్, గోపీకృష్ణ, లక్ష్మణ్ అగర్వాల్, పైడిపాల రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, రాజేష్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



*టేకులపల్లి,ఆగస్టు 26 ప్రభాతవార్త:*

ఖమ్మంలో జరుగు గిడ్డంగి హమాలీ, మిల్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మూడవ మహాసభలు జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అద్యక్షులు దుబాకుల ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆనంతరం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో 35కోట్ల అసంఘటిత శ్రమజివులకు నేడు బ్రతుకు భద్రత లేదన్నారు. సామాజిక భద్రత లేదు ఉత్పత్తి పంపిణీ రంగాలలో పనిచేస్తున్న హమాలి ,మిల్ వర్కర్స్ పనులు నిలిపి వేస్తే ఎక్కడి సరకులు అక్కడే ఉండిపోతాయని అన్నారు. ప్రజల వద్దకు సరుకులు చేరకపోతే పరిస్థితులు తీవ్ర సంక్షోభంగా మారుతాయని అలాంటి ముఖ్యమైన పాత్ర పోషించే శ్రమజివులకు సామాజికి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇఫ్టూ అనుబంధ సంస్థ అయిన హమాలి మిల్ వర్కర్స్ ఫెడరేషన్ మూడో మహాసభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో గిడ్డంగి ఇఫ్టూ నాయకులు సురేష్, మమేష్, బిచ్చు, నరేష్, భద్రం, అనంద్, బుచ్చయ్య, కోటేశ్వరరావు, శ్రీరాములు, కృష్ణకుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభకు తరలిన సంఘం నాయకులు




*టేకులపల్లి,ఆగస్టు26 ప్రభాతవార్త:*

ఈ నెల 26నుండి మూడు రోజుల పాటు జరిగే ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర తృతీయ మహాసభలకు మండలం నుండి విద్యార్థులు భారీర్యాలీతో బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజి నాయకులు సీసీఐ జిల్లా సమితి సభ్యులు గుగులోత్ రాంచందర్‌నాయక్, ఐతా శ్రీరాములు, సుందర్‌లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యావిధానం, ప్రభుత్వ విద్యను ద్వంసం చేసే విధంగా ఉందని ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలు విద్యాను వ్యాపారంగా చేసుకునే విలుగా జాతీయ విద్యా విధానం ఉందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం పట్టిష్టంగా అమలు చేయకపోవడంతోనే ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు విచ్చల విడిగా దోపిడికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈ రాష్ట్ర మహాసభలకు 23 జిల్లాలు, 17 విశ్వవిద్యాలయాల నుండి 700మంది ప్రతినిధులు హజరు కానున్నారన్నారు. కార్యక్రమంలో ఏ చరణ్, పవన్, రవీందర్, నితీన్, మంగేష్, అభిలాష్, మోగలి, సాయికుమార్, నరసింహరావు పాల్గొన్నారు.

## కొమరారం ఎస్ఐగా శివరామకృష్ణ

*గుండాల, ఆగస్టు 26 ప్రభాతవార్త :*



మండలంలోని కాచనపల్లి ( కొమరారం ) ఎస్ఐగా శివరామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన రమణారెడ్డి బూర్గంపాడు బదిలీకాగా శివరామకృష్ణ బద్రాచలం టౌన్ నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. అనంతరం విలేకర్లతో ఎస్ఐ శివరామకృష్ణ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అసాంఘిక కార్యకలాపాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని పోలీసులకు సహకరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలబారిన పడకుండా మంచి మార్గాలను ఎంచుకోవాలని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీసులను ఆశ్రయించాలని పోలీసులంటే భయపడాల్సిన అవసరంలేదన్నారు.

## గణేశ్ మండపాలకు విద్యుత్ అనుమతి తప్పనిసరి : ఎఈ రవి

**గుండాల, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని గణేశ్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌లకై అనుమతి తప్పనిసరిగా ఉండాలని లేనియెడల విద్యుత్‌లైన్‌కు వైర్లు తగిలిస్తే శాఖాపరమై చర్యలు తప్పవని ఎఈ రవిశుక్రవారం తెలిపారు. విద్యుత్ లైన్ కింద మండపాలను ఏర్పాటు చేయవద్దని విద్యుత్ అనుమతి తీసుకుంటే తమ సిబ్బంది కనెక్షన్ ఇస్తారని తెలిపారు. వినాయక మండపాలకు వాడే సర్వీస్‌వైర్లు అతుకులు లేకుండా లోడ్కుఉ సరిపడా నాణ్యమైన వైరును వాడాలన్నారు. వీలైనంత వరకు ఎల్ఈడీ లైట్లను వాడాలని అనుభవం కలిగిన ఎలక్ట్రిషియన్‌తో వైరింగ్ చేయించుకోవాలని చిన్న పిల్లలకు వైర్లు అందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.




## జేకే-5 ఓసీలో డీఎంఎస్ పర్యటన





*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఉపరితలగనిలో వినియోగిస్తున్న భారీ యంత్రాలను డీఎంఎస్ (మెకానికల్)

ఎం.ఆర్ముగమ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ముగమ్ మాట్లాడుతూ జేకే-5 ఓసీలో బొగ్గు ఉత్పత్తికి సంబంధించి వినియోగిస్తున్న వివిధ రకాల భారీ యంత్రాలను పరిశీలించి వాటి వినియోగం, మరమ్మతుల్లో పాటించ వలసిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ యంత్రాల కదలికలు, వేగ నియంత్రణపై రక్షణ పరమైన చర్యలను వివరిస్తూ ఆపరేటర్లకు, ఇతర టెక్నీషియన్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. యంత్రాల వద్ద ఎల్లప్పుడూ రక్షణతో పని చేయాలని, ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు నిత్యం అప్రమత్తతతో వ్యవహరిస్తూ సంబంధిత ఉద్యోగులకు తగు నిబందనలను తెలియజేస్తే ప్రమాదాలు జరగకుండా అరికట్ట వచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, ఏజీఎం (ఇఅండ్ఎం) ప్రభాకరరావు, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్యా, కాలరీ మేనేజర్ పూర్ణచందర్, గని రక్షణాధికారి ఎ.శివప్రసాద్, ఇంజనీర్లు, వర్క్‌మెన్ ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నేడు సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో ఫ్యామిలీడే

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి ఇల్లెందు ఏరియా కరోనా కారణంగా నలిపివేయబడిన ఫ్యామిలీడే (కుటుంబ దినోత్సవం) ఈనెల 27న నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గనులు, విభాగాల ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులు యాజమాన్య నిర్ణయాన్ని గమనించాలని తెలిపారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో కార్యక్రమాలు ఉంటాయని, వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించడంతో పాటు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వైద్య కళాశాలకు 150 సీట్లు కేటాయించడం హర్షనీయం : దిండిగాల

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలో మంజూరైన వైద్య కళాశాలకు జాతీయ వైద్య మండలి 150 సీట్లు కేటాయిస్తూ ఈ ఏడాది నుంచే తరగతులు నిర్వహించేందుకు అనుమతించడం హర్షనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో జిల్లా ప్రజాప్రతినిధుల కృషి ఫలితంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మెడికల్ కాలేజి మంజూరీ చేశారని, కళాశాలకు కావాల్సిన స్థల సేకరణ, భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు ఎప్పటికప్పుడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు, రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ల సూచనలతో క్షేత్ర స్థాయిలో వసతులతో పాటు నిర్మాణాలను పూర్తి చేయించేందుకు కృషి చేసిన జిల్లా పాలనాధికారి దురిశెట్టి అనుదీప్, ఇతర అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు.

## సి,ఎం హేమంత్ సోరన్‌ను అణిచి వేస్తే ఊరుకోం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారం ఉందని జార్ఖండ్ ఆదివాసి ముఖ్యమంత్రి హేమంత్ సోరన్‌ను అణిచివేసి తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆదివాసి హక్కుల పోరాటసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు పూర్తి హక్కులు ఉన్నాయని అక్కడ కూడా మైనింగ్, ఎటువంటి పరిశ్రమలు నిర్మించాలన్నా, పూర్తి హక్కులు తమకే ఉండటంతో వారే వ్యాపారాలు చేసుకునే హక్కు ఉంద న్నారు. అన్నీ మరిచి కేంద్రం ఆదివాసి ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతి నిధులపై అబండాలు వేసి అణచివేయాలని చూస్తుందని దానిని వ్యతిరేకిం చాలని కోరారు.

# భారీగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సి.ఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా**

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలువురికి ఎంపి నామా నాగేశ్వరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుల చొరవతో బారీగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 106 మందికి మంజూరైన రూ.36,54,300ల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే మెచ్చా



నాగేశ్వరావు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ ఎంపి నామ చొరవతో పేదలకు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలు చెక్కులు అందుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి చిట్లూరి ఫణీంద్ర, తెరాస మండల అధ్యక్షులు బండి పుల్లారావు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, ముల్కలపల్లి, చంద్రుగొండ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎటీడబ్ల్యువో, ఎసీఎంవో



*కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం టేకులతండా, గోవింద్రాల ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలను ఖమ్మం ఐటీడీఏ ఏటీడబ్ల్యువో అశోక్, ఏసీఎంవో రాములు, ఆర్పి బాలు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్లను, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, విద్యా బోధన, విద్యార్థులు, ఉపాద్యాయుల హాజరు శాతంను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి నిధుల వినియోగాన్ని అడిగి తెలుసుకున్నారు. మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. రాజు, ఉపాధ్యాయులు ఎస్. కిషన్, జి. సరస్వతి, భారతి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ పల్లె ప్రకృతి వన స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో



*కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:* మద్దులపల్లి అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న బృహత్ పల్లె ప్రకృతి వన స్థలాన్ని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ వనంలో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రాథమిక పనులను చేపట్టారు. వనంలో మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందన్నారు. సర్కార్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘమేశ్వర ఆలయంలో మహాలింగార్చన

*సంగెం, ఆగస్టు 25, ప్రభాతవార్త* సంగెం మండల కేంద్రంలోని సంఘమేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం లోభాగంగా గురువారం ప్రత్యేక మాస శివరాత్రి సందర్భంగా దేవాలయ ప్రధానర్చకులు అప్పెనాగేశ్వరశర్మ సహాయక అర్చకులు, అప్పెనాగార్జున శర్మ అప్పె కృష్ణ శర్మ, ఆధ్వర్యంలో మహాన్యస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం మహాలింగార్చన 365, శివలింగాలకు మూలవిరాట్టు, అయిన సంఘమేశ్వర స్వామికి మహా అన్నపూజ నిర్వహించి, 70 జంటల, భక్తులతో అత్యంత అట్టహసంగా వేదమంత్రాలతో పూజలు నిర్వహిస్తూ, దేశ ప్రజలు ఆరోగ్యంగా అష్టఐశ్వర్యాలు కలగాలని, దేశం సుభిక్షంగా ఉండాలని, పూజలు నిర్వహించారు.

## కామేపల్లి పిహెచ్సిలో సాధారణ ప్రసవం



*కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాత వార్త:* కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం తెల్లవారుజామున సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ వేముల స్రవంతి తెలిపారు. కెప్టెన్ బంజర నుండి రాత్రి నొప్పులు రావడంతో మొదటి కాన్పుకొరకు ఆశా కార్యకర్త గర్బిణీ స్త్రీని 108 వాహనం ద్వారా పీహెచ్సికి తీసుకుని రాగా మగబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. బిడ్డకు టీకాలు ఇచ్చితల్లికి కేసీఆర్ కిట్ను అందజేశారు. ఆ గర్బిణీ స్త్రీ తాళ్ళగూడెం ఫస్ట్ ఏఎన్ఎం మేనకోడలు అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాప్నర్సు పుష్పలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలకు చెత్త బుట్టలు అందజేత

*కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:* కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దలచ్చతండా, కొర్రతండా, గోపాలపురం గ్రామాలలో సర్పంచ్ అజ్మీరా రాందాస్నాయక్ ఆధ్వర్యంలో వీధిలైట్లను గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు డస్ట్బిన్లు, బ్లీచింగ్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ పెంద్ర అనిల్కుమార్, పంచాయితీ సిబ్బంది, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు



. చెత్త బుట్టలను వినియోగించి స్వచ్చతను పాటించాలని కోరారు. ఆరోగ్య విషయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కార్యదర్శి అనిల్కుమార్ ఆరోగ్యం కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కామేపల్లి పంచాయతీని స్వచ్ఛ, హరిత, అభివృద్ధి, ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## ఆడపడుచులకు అండగా కేసీఆర్ : సుధీర్

*భీమదేవరపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త* రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి కేసీఆర్ కొడుకు పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే సతీష్ బాబు అన్నారు. బుధవారం ఎమ్మార్వో ఉమా అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్ బాబు జడ్పీచైర్మన్ సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కేసీఆర్ బాసటగా నలిచి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. జడ్పీ చైర్మన్ మాటాడుతూ 75 సంవత్సరాల స్వాతతంత్ర భారతదేశంలో జరగని అభివృద్ధిని ఎనిమిది సంవత్సరాలలోకేసీఆర్ చూపించారని గుర్తుచేశారు. 22 గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ అందజేశారు




## స్వామి విగ్రహానికి కిరీటం బహుకరణ



*దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:* మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గల వెంకటేశ్వర స్వామి విగ్రహానికి వెండి కిరీటం బహుకరించం జరిగింది. స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర నర్సరీ నిర్వాహకులు ఎగ్గేపల్లి రాఘవేంద్రరావు-నాగ జయలక్ష్మి దంపతులు రూ.70,500ల విలువ చేసే వెండి కిరీటం తయారు చేయించి అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ పోతినేని శ్రీరామ వెంకటరావు మాట్లాడుతూ ఆలయంలో కన్ని అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గతంలో రాఘవేంద్రరావు దంపతులు రూ.35వేలతో ఉత్సవ విగ్రహాన్ని కూడా ఆలయానికి అందజేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరలా వెండి కిరీటం అందజేసిన వారికి ధన్యవాదాలు తెలిపి ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తిజి, ఆలయ గౌరవ సలహాదారు పారుపలి ్ల వీరభద్రం, కోశాదికారి మోహన్రావు, అత్యం శేఖర్, గురుస్వామి నర్సింహాచారి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసికి కెమెస్ట్రీలో గోల్డ్ మెడల్

*దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:* దమ్మపేట మండల వాసికి ఎంఎస్సి కెమెస్ట్రీలో గోల్డ్ మెడల్ సాధించగా ఆ మెడల్ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. మండల పరిధిలోని నాగుపల్లికి చెందిన రంగు గంగాచారి కుమారుడు రంగు సాయికుమార్ నిరుపేద కుటుంబంలో జన్మించిన



ప్పటికి తన కష్టాన్ని నమ్ముకొని అకుంటిత దీక్షతో విద్యను అభ్యసించారు. ఈక్రమంలో కాకతీయ యూనివర్శిటీలో ఎంఎస్సి కెమెస్ట్రీలో సాయికుమార్ గోల్డ్ మెడల్ సాధించగా గవర్నర్ చేతుల మీదుగా ఆ మెడల్ను అందుకోవడం జరిగింది. దీంతో పాటు ప్రస్తుతం ఆయన చెన్నయ్లో మంచి ఉద్యోగం కూడా పొందడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలు, మండల వాసులు పలువురు, మిత్రులు తదితరులు సాయికుమార్ను అభినందించారు.

## విఆర్ఎల విన్నూత్న నిరసన

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



స్తానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఎలు గురు వారం విన్నూత్న రీతిలో తమ నిరసన తెలియ జేయడం జరి గింది. విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె 32వ రోజుకు చేరుకున్న క్రమంలో శిబిరం వద్ద అర్ధనగ్న మోకాళ్ళ ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, విఆర్ఎలకు పే స్కేల్ జీవో అమలు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, పదోన్నతలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు ఊకే రమేష్, ఎస్ రాము, నాగేశ్వరావు, రామారావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆసరా పెన్షన్లు పంపిణీ

## గ్రామాల్లో అడుగడుగునా ఎమ్మెల్యే సండ్రకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్థులు

**పెనుబల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం పెనుబల్లి మండలంలో లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రకు గ్రామ







గ్రామాన గ్రామస్తులు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పూల జల్లులు, డప్పు వాయిద్యాల నడుమ జయహో సండ్రన్న.. అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. సండ్ర అడుగుల్లో అడుగు వేస్తూ అభిమానులు, ప్రజలు ఆయన వెన్నంటే నడిచారు. ఈ సందర్భంగా ఏరుగట్ల గ్రామంలో డ్రై డే ఫ్రైడేను పురస్కరించుకుని దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి విద్యాచందన, ఆర్డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ రమాదేవి, ఎఫ్డిఓ సతీష్, రావూరి మహాలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ మువ్వా సరోజిని, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, నాయకులు అశోక్, మందపాటి వెంకటరెడ్డి, చిలుకూరి రామారావు, జక్కంపూడి శ్రీను, లగడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారికి ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వాదం



**పెనుబల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం జరిగిన పెనుబల్లి మండల ఎంపీపీ లక్కినేని అలెఖ్య, వినీల్ దంపతుల కుమారుడు నితక్ శ్రీరామ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, ఎంపిటిసి చలపతి, తాళ్ళూరి శేఖర్, జోనల్ కన్వీనర్లు గువ్వల వెంకటరెడ్డి, లగడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాదవ, కురుమల ఖాతాల్లోకి నేరుగా సబ్సిడీ నగదు జమచేయాలి



**పెనుబల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ, కురుమల ఖాతాల్లోకి నేరుగా సబ్సిడీ నగదు జమ చేయాలని, అప్పుడే వారి కుటుంబాలకు న్యాయం జరిగి, ప్రభుత్వ పథక ఉద్దేశ్యం నెరవేరుతుందని జీఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మామిళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుబంధు, దళితబంధు మాదిరిగా యాదవ, కురుమలకు నగదు బదిలీ చేయాలని, అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రి ద్వారా నగదు బదిలీ తీర్మానం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ సభ్యులు గాయం తిరుపతిరావు, చెన్ను నాగేశ్వరరావు, మామిళ్ళ సోమయ్య, రాచూరి నాగేశ్వరరావు, జువ్వా వెంకటేశ్వర్లు, రాచూరి బాబు, చెన్ను రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు



**కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త**

డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్‌లో, మసీద్ రోడ్‌లకు ఇరువైపులా గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టారు. చెత్తను తొలగించి, నిలువ నీళ్ళు ఉన్న చోట్ల ఆయిల్ బాల్స్ వేసి, మురుగునీటిని తొలగించారు. విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఈఓ కృష్ణారావు, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై సోలార్ స్టడీ లైట్లు పంపిణి



**కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు సోలార్ స్టడీ లాంపులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అసలు ధర రూ. 850/-లు ఉండగా సబ్సిడీపై రూ. 70/-లకు మండల విద్యాశాఖ అనుమతిలో ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా డిస్ట్రిబ్యూటర్ రమేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## కల్లూరు ఫొటోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త**



కల్లూరు మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కల్లూరు పట్టణ పరిధిలోని ఇమేజ్ గార్డెన్‌నందు ఖమ్మం జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం నాయకులు సమక్షంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఎన్నికల పోరులో మొత్తం 51 ఓట్లలో 50 పోలవగా 6 ఓట్ల మెజార్టీతో చల్లా వెంకటేశ్వరరావు నూతన అధ్యక్షుడిగా విజయం సాధించారు. కార్యదర్శిగా జానపాటి రోజ్ వేణు, కోశాధికారిగా డేవిడ్‌లు ఎన్నికై శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నరసింహారావు, ఖమ్మం జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు వేములూరి నాగరాజు, దేవర, సెక్రటరి మరెల నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు ఉస్మాన్, కోశాధికారి ఆర్కె. బాబాయ్, ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు హబీబ్, బివి.బొల్లేపోగు వినోద్, ఆదూరి ప్రభాకర్‌రావు, రావూరి రవి, మేకల రవి, వెంకట్, సలీం, అశోక్, సాల్మన్‌రాజ్, గురవయ్య, వెంకటేశ్వరరావు, బాబురావు, నరసింహారావు, రాంకీ, ఆనందరావు, రామారావు, రాంబాబు, సుధాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులతో ఎంపిఓ సమీక్ష

**కల్లూరు, ఆగస్టు 26,**

కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయితీ అధికారి వీరస్వామి శుక్రవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశుద్యం, డ్రై డే ఫ్రై డే, మొక్కలు నాటే కార్యక్రమం, ఇంటి పన్నులు డిమాండ్ నోటీసుల వసూళ్ళు, బూస్టర్ డోస్ తదితర అంశాలపై కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 26,ప్రభాతవార్త**

తల్లాడలో మదర్ థెరిస్సా జయంతి ఘనంగా జరుపుకున్నారు. రింగ్‌రోడ్ సెంటర్‌లో ఉన్న విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం లయన్స్ క్లబ్, మదర్ థెరిస్సా హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థలు వేర్వేరుగా పులిహోర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డం వీరమోహనరెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దూపాటి భద్రరాజు, మూకర ప్రసాద్, పులబాల వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, దారా శ్రీను, కొత్తూరు ఫణి, చల్లా నాగులు, నరసింహారావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, జివిఆర్, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి విరాళం అందించిన దాతలు



**తల్లాడ, ఆగస్టు 26,ప్రభాతవార్త**

పాత మిట్టపల్లి గ్రామం లో పునర్నిర్మాణం చేస్తున్న మల్లికార్జున స్వామి వారి ఆలయానికి అదే గ్రామానికి చెందిన ఎముకపాటి గోపయ్య కుమారుడు శ్రీనివాసరావు-లక్ష్మీభాయి దంపతులు గుడి స్లాబు నిమిత్తం రూ. 40,116లు విరాళం అందించారు. కమిటి సభ్యులు దన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలోఆలయకమిటిసభ్యులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరంలో పశు వైద్య చికిత్స

**మహదేవపూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో నేడు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు జబ్బ వాపు మరియు గొంతు వాపు టీకాలు వేయబడునని పశు వైద్యాధికారి డా.మల్లేష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర

*పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త ::*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తూ విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాలను సమ దృష్టితో చూస్తూ తెలంగాణను భారతదేశానికి దిక్సూచిగా మలుస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్దిదారులకు అందుతున్న ప్రభుత్వ పథకాలను నేరుగా వారి వద్దకే వెళ్ళి అందజేయాలనే తలంపుతో గ్రామాల్లో చెక్కుల పంపిణీకి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని రామచంద్రా పురం గ్రామం నుండి ప్రారంభిం చారు. రామచంద్రాపురంతో పాటు భవన్నపాలెం, పార్ధసారధిపురం, లింగగూడెం, ఎడ్ల బంజర గ్రామాల్లో మంజూరైన ఆసరా పెన్షన్లదారులకు



పెన్షన్ కార్డులను, కార్పోరేట్ హాస్పటల్లో వైద్యం చేయించుకుని ఖర్చుల తాలూకా బిల్లులను ఎమ్మెల్యే సండ్ర సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, పేదింటి ఆడబిడ్డల పెళ్ళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీము బారక్ చెక్కులతో పాటు తన స్వంత ఖర్చుతో ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాలను సమదృష్టితో చూస్తూ తెలంగాణ



రాష్ట్రాన్ని భారతదేశానికి దిక్సూచిగా మలుస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలెఖ్య, ఎంపీపీ గౌరవ సలహాదారులు లక్కినేని వినీల్‌బాబు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, తహశీల్దార్ రమాదేవిలతో పాటు సర్పంచ్, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వీరంరాజు కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల

*తల్లాడ, ఆగస్టు 25, ప్రబాతవార్త*

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తెరాస నాయకులు సరికోండ వీరంరాజు కుటుంబసబ్యులను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. గురువారం దశదినకర్మ సందర్బంగా ముందుగా చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం వీరంరాజు సతీమణి రమణమ్మ, కుమారుడు అప్పలరాజు, కోడలు లక్ష్మీపద్మావతిలను పరామర్శించారు వీరంరాజుతో సాన్నిహిత్యాన్ని గుర్తు చేసారు. గతంలో కూడా గుండెపోటు వచ్చిందా అని కుటుంబసబ్యులను అడిగి తెలుసుకున్నారు. రమణమ్మను ఓదార్చారు. ఆయన వెంట తెరాస నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, నంబూరి కనకదుర్గ, కొమ్మినేని ప్రభాకరరావు,మూకర ప్రసాద్, కాంపల్లి రాము, తెల్లగుండ్ల నరసింహారావు, వేమిశెట్టి నాగన్న, కొమ్మినేని వెంకటేశ్వర్లు, గణేశుల రవి, నరసింహారావు, అనుమోలు బుద్దిసాగర్, అన్నెం



వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు

## సిపిఎం నాయకుల నివాళులు

వీరంరాజు చిత్రపటానికి సిపిఎం జిల్లా నాయకులు తాతా బాస్కర్‌రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్, మండల టిడిపి అద్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర్లు, అయినాల రామలింగేశ్వరరావు, గుంటుపల్లి వెంకటయ్య, చల్లా నాగేశ్వరరావులు నివాళులర్పించారు

## మట్టా, మువ్వా పరామర్శ



గుండెపోటుతో మృతి చెందిన హోటల్ యజమాని వీరంరాజు కుటుంబసబ్యులను తెరాస నాయకులు మట్టా దయానంద్, మువ్వా విజయ్‌బాబు పరామర్శించారు ఈ సందర్బంగా వీరంరాజు మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు అనంతరం కుటుంబసబ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో రెడ్డం వీరమోహనరెడ్డి, బి వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్, శీలం కోటారెడ్డి, రఘు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

# నూతనకల్లులో వరి పొలాలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

*తల్లాడ, ఆగస్టు 25, ప్రబాతవార్త*

మండల పరిదిలోని నూతనకల్ గ్రామంలో మండల వ్యవసాయాధికారి తాజుద్దీన్, వైరా కెవిసి శాస్త్రవేత్త డాక్టర్ జె హేమంత్‌కుమార్, డాక్టర్ రవికుమార్‌తో కలసి వరి పొలాలను సందర్శించారు. దీనిలో వరిలో అధికంగా కాండం కుళ్లు తెగులు సోకినట్లు గమనించారు. దీనిని గమనించిన శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. కాండం కుళ్లు తెగులును నీటి మట్టానికి ఆనుకున్న పోటాకు పైన నల్లటి చారలతో కూడిన ఏర్పడతాయని, కింది



వరసులోని ఆకులు, పసుపు రంగులోకి మారి కుళ్లిపోయి పిలకలు చనిపోతాయని వాటిని చీల్చి చూసినపుడు లోపం భాగంలో ఆవాలు గింజలు రూపంలో సిద్ద బీజాలు ఏర్పడటం గమనించ్చన్నారు. దీని నివారణకు గాను హెక్సా కొనజోల్ 5 ఇసి, లేదా 5 ఎస్‌సి, 2 మీలి లీటరు నీటికి లేదా ప్రొపికొనజోల్ 1 ఎంఎల్, లీటరు లేదా టిబుకొనజోల్ 1 ఎంఎల్, లీటరు లేదా కార్బండిజమ్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పై వాటిలో ఏదైనా ఒక దానిని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రం రాంబాబు, గుర్రం శ్రీనివాసరావు, చేడె రంగయ్య,రైతులు పాల్గొన్నారు.

# ఆరు బంగారు పతకాలు సాధించిన నవభారత్ విద్యార్థులు

*సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవంలో సత్తుపల్లి నవభారత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆరు బంగారు పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన వారిలో ఎస్ఎల్‌సి మౌనిక, బీఎస్సీ మ్యాథ్స్ విభాగం నుంచి మందపాటి భార్గవ్‌రెడ్డి, బీఎస్సీ మ్యాథ్స్ రామకృష్ణ, బీఎస్సీ మ్యాథ్స్ కొర్రా విక్రమ్, బిఏ కంప్యూటర్స్‌కు రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు తమిళ సై ఈ పతకాలను అందించారు.



ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి , కరస్పాండెంట్ జీవి. లింగారెడ్డి, ప్రిన్సిపల్ ఎల్ఎస్. రెడ్డి, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. మునుముందు




భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు.




## పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి



*పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త ::*

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామంలోని సప్తపది గార్డెన్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన మండల గౌడ సంఘం సమావేశంలో గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కరించే దిశగా ఏం చేయాలో కమిటి సభ్యులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా చలమాల విఠల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులంలో ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి అర్హులైన వారందరికీ వెంటనే గౌడ బంద్‌ను ప్రకటించి, ఇంటికి రూ. 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సెక్రటరి చీపి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, గౌడ పెద్దలు వేమన నరసింహారావు, వంగా గిరిజాపతి, చలమాల విఠల్‌రావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీనివాసరావు, తల్లాడ వెంకన్నగౌడ్, బండి రాఘవులు, తీగల వెంకటేశ్వరరావు, పరసా చెన్నారావు, వంగా చంద్రశేఖర్, మరీదు చంద్రశేఖర్, గోదా శ్రీనివాసరావు, పెనుబల్లి మండల గోడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సండ్రచే ఆసరా పింఛన్లు పంపిణి

*పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త ::*

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా శుక్రవారం నేరుగా మండల పరిధిలోని లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి అందజేయనున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గం. 8.00లకు ఏరగట్లలో పెన్షన్లు, చెక్కులు పంపిణీ, గం. 9.00లకు లంకపల్లిలో, గం. 10.00లకు కొత్త లంకపల్లిలో, గం. 11.00లకు మండాలపాడులో, గం. 11.30కు రామచంద్రరావు బంజర్‌లో, గం. 12.00లకు టేకులపల్లిలో, మధ్యాహ్నం గం. 2.00లకు కర్రాలపాడులో, గం. 3.00లకు బ్రహ్మాళ్ళకుంటలో, గం. 5.00లకు గంగదేవిపాడు గ్రామాల్లో లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పక పాల్గొనాలని ఆయన కోరారు.

## ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రక్రియ కొనసాగించాలి



*సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమంలో ఉపాధ్యాయులు విధ్యార్థులకు బోధన ప్రక్రియను విజయ వంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి. రాములు సూచించారు. గురువారం పట్టణంలోని పాత సెంటర్‌లో ప్రాథమిక పాఠశాల నందు హెడ్ మాస్టర్ చిత్తులూరి ప్రసాద్ ఆన్‌లైన్ సౌకర్యంతో తెప్పించిన ఆంగ్ల మాధ్యమంలో ప్రాథమిక విద్యా స్థాయికి సంబంధించిన కథల పుస్తకాలను విద్యార్థులకు ఎంఈఓ పంపిణీ చేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థుల పఠనా శక్తిని పెంపొందించుకోవడానికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు చిత్తులూరిని ఎంఈఓ రాములు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశ్రీ, లాల్ మహ్మద్, పవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో కృష్ణయ్య చిరస్మరణీయుడు

**- తమ్మినేని స్థూపాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి తుమ్మల-కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ**

### జిల్లా సీపీఐ కార్యదర్శి ప్రసాద్ నివాళి
### వేలాదిగా తరలివచ్చిన అభిమానులు
### పోలీసు పహారాలో భారీ బందోబస్తు

*ఖమ్మంరూరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త*

దివంగత తెరాస నాయకుడు తమ్మినేని కృష్ణయ్య ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలుస్తాడని పలువురు వక్తలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీన దారుణ హత్యకు గురైన కృష్ణయ్య దశదిన సంస్మరణ కార్యక్రమం గురువారం ఖమ్మంరూరల్





మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఈ సంస్మరణ సభలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విచ్చేసిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాభిమానాన్ని చూరగొన్న కృష్ణయ్యను హత్య చేయటం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఇలాంటి హత్యలకు పురికొల్పడం శోచనీయం అని, భౌతికంగా కృష్ణయ్య మన మధ్య లేకపోయినా ప్రజల్లో చెరగని ముద్ర సంపాదించారన్నారు. ఆయన ఆశయాలు, అడుగుజాడల్లో కార్యకర్తలు, అభిమానులు ముందుకు సాగుతూ ఉండాలని ఎల్లవేళలా ఎలాంటి ఆపదవచ్చినా తాను వెన్నంటే ఉంటూ ఆ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. అత్యంత పాశావికంగా చంపడం మంచిపద్ధతి కాదని, ప్రశాంతంగా ఉన్న పల్లె సీమలో ఇలాంటి వాతావరణం నెలకొని హత్యను ప్రోత్సహించిన వారిని శిక్షించే వరకు న్యాయపోరాటం చేస్తామని, ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం కృష్ణయ్య విగ్రహానికి తుమ్మల పూలమాలలు వేసి నివాళులర్పించి ఆవిష్కరించారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణయ్యను హత్యచేయటం బాధాకరమని, కుటుంబసభ్యులను అన్నివిధాలుగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. శోకసంద్రంలో ఉన్న తమ్మినేని కృష్ణయ్య సతీమణి మంగతాయి, కుమారుడు నవీన్, కుమార్తె రజితలను స్వయంగా పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. కృష్ణయ్య మన మధ్య లేకపోయినప్పటికీ కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, తన వంతుగా చేయూతనందిస్తానని పేర్కొన్నారు. అనంతరం కృష్ణయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా తెరాస అధ్యక్షుడు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూధన్ మాట్లాడుతూ కృష్ణయ్య హత్య అనంతరం గ్రామంలో ప్రశాంతంగా ఉండాలని ఇలాంటి హత్యలను ఎవరూ ప్రోత్సహించవద్దని, హంతకులు ఎవరైనా చట్టం తనపని తాను చేసుకుంటు వారికి శిక్షలు పడేవరకు ప్రభుత్వం పక్షాన తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు మహ్మద్ మౌలానా, భాగం హేమంతరావు, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, వైరా మాజీ ఎమ్మెల్యే బాణోతు చంద్రావతి, తుమ్మల యుగంధర్, సాధు రమేష్‌రెడ్డి, మద్ది మల్లారెడ్డి,



రామసహాయం నరేష్‌రెడ్డి, ఇంటూరి శేఖర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమ, సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా నాయకులు ఉన్నం రంగారావు, నేలకొండపల్లి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య తదితరులు పాల్గొని సంస్మరణ సభలో కృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెల్దారుపల్లి గ్రామంలో సంస్మరణ సభను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసు పహారాలో పెద్దఎత్తున పోలీసు బలగాలను మోహరింపచేశారు.

# పర్మిషన్ లేకుండా బాంబ్ బ్లాస్టింగ్

**-వ్యవసాయ భూముల్లో అక్రమ స్టోన్‌క్రషర్-పాత అనుమతులతో కొత్తగా తవ్వకాలు-చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

*తిరుమలాయపాలెం ప్రభాతవార్త*

వ్యవసాయ భూముల్లో అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తూ స్టోన్ క్రషర్ను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా అధికారులు ముడుపులకు ఆశపడుతూ చోద్యం చూస్తున్నారు. స్టోన్ క్రషర్ నిర్వహించాలంటే బ్లాస్టింగ్ చేయాలంటే ఎన్నో ప్రభుత్వ అనుమతులు పొందవలసి ఉంటుంది





కానీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. గతంలో తీసుకునన అనుమతులతోనే స్టోన్ క్రషర్‌ను సంబంధిత యజమానులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండల పరిధిలోని పిండిప్రోలు రెవెన్యూ పరిధిలో గల ఆకేరు వెంబడి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ను నిర్వహిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. అయినా విద్యుత్ అధికారులు లెవెన్‌కేవీ లైన్‌లను ప్రత్యేకంగా గ్రానైట్ క్వారీలకు, స్టోన్ క్రషర్‌లకు కేటాయించి లక్షల రూపాయలు విలువ చేసే విద్యుత్తును అతికొద్ది డీడీలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. క్రషర్ నిర్వాహకులు 20 ఎంఎం, 40 ఎం.ఎం మిక్స్‌డస్ట్‌మిక్స్ కంకర వేల రూపాయలకు విక్రయిస్తూ స్టోన్ క్రషర్ను అక్రమంగా నిర్వహిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. స్టోన్ క్రషర్‌కు కావాల్సిన గ్రానైట్ కోసం సమీపంలో ఉన్న గుట్టలను అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తూ చుట్టు పక్కల రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆ ప్రాంతానికి వెళ్లాలంటే రైతులు, రైతుకూలీలు భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండా పట్టపగలే బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే ప్రజలు భయపడుతున్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని ఎన్నో గ్రానైట్ క్వారీలలో అక్రమ బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న కమిటీ అధికారులు గ్రానైట్ క్వారీలవైపు కన్నెత్తి కూడా



చూడటం లేదు. అక్రమ క్వారీలు అక్రమ బ్లాస్టింగ్ను అరికట్టాలని వివిధ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

## యువకుడు ఆత్మహత్య

*కూసుమంచి ఆగస్టు 25 ప్రభాతవార్త*

మండలంలోని తురకగూడెం గ్రామానికి చెందిన ఆడెపు బాబు (20) అనే బి.టెక్ చదువుకునే విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం ఆడెపు రామస్వామి కుమారుడు హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడని, 20 రోజుల క్రితం హైదరాబాద్ నుండి ఇంటికి వచ్చా డని, రెండు రోజుల క్రింద వచ్చిన పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని తరచుగా బాధపడుతున్నాడని, తల్లిదండ్రులు గురువారం కూలీ పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ సందీప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






## టిఆర్ఎస్ అరాచకపాలనకు వ్యతిరేకంగా పోరాడండి



*నేలకొండపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అరాచకపాలనకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ మూడవ విడత పాదయాత్ర ముగింపు సందర్భంగా హన్మకొండలో జరుగనున్న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ బహిరంగసభకు అత్యధిక సంఖ్యలో బిజేపి శ్రేణులు తరలివెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, జిల్లా, మండల బిజేపి నాయకులు కోటి హనుమంతరావు, నున్నా వెంకటేశ్వర్లు, సూరేపల్లి జ్ఞానరత్నం, నాగలింగేశ్వరరావు, భాగం రవి, చెరుకుపల్లి వెంకట్, మర్రి శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఇ బాలాజీకి ఘనంగా సన్మానం

*నేలకొండపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



జిల్లాలో అందరికంటే ముందుగా రాజేశ్వరపురం విద్యుత్ సబ్‌స్టేషన్ సెక్షన్ పరిధిలో వందశాత ం ఐఆర్డీఏ స్కానింగ్ మీటర్‌లను విజయవంతంగా మార్చారు. ఇందుకు విశేషంగా కష్టపడి కృషి చేసిని విద్యుత్ ఏఇ అజ్మీర బాలాజీని గురువారం రాజేశ్వరపురం విద్యుత్ సబ్‌స్టేషన్ నందు ఖమ్మంటిఎస్ఎన్‌పిడిసిఎల్ ఆపరేషన్ సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఏ.సురేందర్ ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి ప్రశంసా పత్రాన్ని అందచేసి ఘనంగా సన్మానించారు. అలాగే, విశేషంగా కృషి చేసిన విద్యుత్ సిబ్బందిని కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డిఈ ఆపరేషన్స్ నంబూరి రామారావు, కూసుమంచి ఏడి బర్మావత్ కోక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య హత్య దుర్మార్గచర్య: శ్రీధర్‌రెడ్డి

*ఖమ్మంరూరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త*



స్వాతంత్ర్య దినోత్సవం రోజున దారుణ హత్యకు గురైన తెల్దారుపల్లికి చెందిన తెరాస నాయకులు తమ్మినేని కృష్ణయ్య కుటుంబ సభ్యులను బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి సహచర బిజేపీ నాయకులతో కలిసి పరామర్శించారు. కృష్ణయ్య దశదిన కర్మకు హాజరైన శ్రీధర్‌రెడ్డి కృష్ణయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి కృష్ణయ్య సతీమణి మంగతాయిని పరామర్శించారు. హత్యారాజకీయాలు దుర్మార్గమైన చర్య అని, రాజకీయాలకు అతీతంగా అందరూ ఇటువంటి చర్యలను ఖండించాలన్నారు. బిజేపీ తరున కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు. శ్రీధర్‌రెడ్డి వెంట బిజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు, బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మాధాపురం సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత్‌ఉపేందర్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూకల రామ్మోహన్‌రెడ్డి, బిజేపీ మండల అధ్యక్షులు బట్టు నాగరాజు, లక్ష్మారెడ్డి, ముదిగొండ మండల బిజేపీ అధ్యక్షులు కొమ్మినేని సుధాకర్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన కలెక్టర్ అనుదీప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు25:*



మణుగూరు మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ప్రధాన రహదారితోపాటు గ్రామ, పట్టణంలోని రహదారుల పక్కన, ప్రతిఇంటి వద్ద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మణుగూరు పట్టణంలోని గాంధీనగర్, లెనిన్‌నగర్‌లలో బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్మాణంలో ఇండ్లను కోల్పోతున్న వారితో మాట్లాడారు. మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో వీరబాబు, బీటీపీఎస్ సీఈ బిచ్చన్న, ఎంపీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో విద్యార్థుల ఆందోళన

*పినపాక ప్రభాతవార్త :*



మండల పరిధిలోని ఐలాపురంలో గల ప్రభుత్వ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అందించే రోజువారి మెనూ ప్రకారం భోజనం సరిగ్గ అందించడం లేదని గురువారం విద్యార్థుల పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ, తహసిల్దార్ విక్రంకుమార్, ఎంపీవో శ్రీనివాసరావు పాఠశాల వద్దకు చేరుకుని విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తమకు రోజువారి మెనో ప్రకారం భోజనం అందించడం లేదని, ఈ కారణంగా రోజు పప్పు చారుతోనే తినాల్సి వస్తుందని, దీని వలన తమకు ఇబ్బంది కలుగుతుందని అధికారులకు తెలిపారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమకు మెనో ప్రకారం భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ గుమ్మడి గాంధీ విద్యార్థులతో మాట్లాడుతూ .. విద్యార్థుల సమస్యను సంబంధిత అధికారులు వద్దకు తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా గత కొన్ని నెలలుగా మెనూకు సంబంధించిన పదార్థాల టెండర్ల విషయంలో తీవ్ర జాప్యం జరుగడంతో ఈ సమస్య నెలకొందని పాఠశాల సిబ్బంది తెలియజేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడు అండగా ఉంటారు- ఎమ్మెల్యే వనమా

*చుంచుపల్లి ఆగష్టు 25 ప్రభాతవార్త*



చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీ రాంనగర్‌లో గురువారం టీఎన్జీవో భద్రాద్రికొత్తగూడెం జిల్లా నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన టీఎన్జీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హాజరై ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా జడ్పీ వైస్‌ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, టీఎన్జీవో కేంద్ర సంఘం గౌరవ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, టీఎన్జీవో నాయకులు రామారావు, వెంకటపుల్లయ్య, భార్గవ్, జానీ, ఎమ్మార్వోలు రామకృష్ణ, సునీల్‌రెడ్డి, రంగ ప్రసాద్, వనమా కృష్ణప్రసాద్, భగవాన్‌రెడ్డి, టీఎన్జీవో అధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి వేడుకలలో ఎటువంటి సమస్యలు తలెత్తవద్దు

**-వినాయక మండపాల వద్ద విద్యుత్ అధికారుల పర్యవేక్షణ ఉండాలి**

**-నిమజ్జనంకు ముందు రెండు రోజులు మద్యం షాపులు బంద్**

**-నిమజ్జనానికి వచ్చే వాహనాల డ్రైవర్‌లకు డ్రంక్ డ్రైవ్ టెస్టులు చేయాలి**

**-భద్రాచలం సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్‌రాజ్**



*భద్రాచలం, ప్రభాతవార్త :*

కులమతాలకు, తారతమ్యం లేకుండా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ వినాయకచవితి అని పండుగ అయిన మూడో రోజు నుండి వినాయకుడి ప్రతిమలు తప్పనిసరిగా శోభాయమానంగా వస్తూ నిమజ్జనం కొరకు భద్రాచలం గోదావరికి వస్తుంటారని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రెవెన్యూ పోలీసు, గ్రామపంచాయతీ మరియు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిమజ్జనం శాంతియుతంగా జరిగేలా చూడాలని, భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఏఎస్పీ రోహిత్‌రాజ్‌తో కలిసి వినాయక నిమజ్జనం కొరకు ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం అనగానే గుర్తుకు వచ్చేది రాముల వారు నడియాడిన ప్రదేశమని, సీతా రామచంద్రులు వారి కొలువై ఉన్న దేవస్థానం మరియు గోదావరిలో నిమజ్జనం కొరకు మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి వినాయక భక్త మండలి వారు నిమజ్జనం కొరకు వచ్చి స్వామివారిని దర్శించుకుని పోవడం ఆనవాయితీగా వస్తునందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతి సౌకర్యాలు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అన్నారు. గణేష్ మండలి వారు దేవున్ని ప్రతిష్టించే ఏరియాలో కరెంటు సంబంధించిన సమస్యలు రాకుండా చూసుకోవాలని, అలాగే కరెంటు కనెక్షన్ తీసుకునేటప్పుడు సంబంధిత విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకుని వారు సూచించిన విధంగా కరెంటు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ప్రతి రోజు లైన్‌మెన్ గణేష్ మండలి దగ్గర ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, మొన్నటి వరదలకు దెబ్బతిన్న రోడ్డు తప్పనిసరిగా గ్రామపంచాయతీ ద్వారా బాగుచేసుకోవాలని అన్నారు. అదేవిధంగా గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని, ఎవరూ గోదావరి లోపలికి వెళ్ళి భక్తులు వినాయక ప్రతిమలు పడవేయకుండా పోలీసు శాఖ వారు సారపాక నుండి బ్రిడ్జి పాయింట్ వరకు అలాగే కరకట్టల దగ్గర పోలీసు సిబ్బంది పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఐటీసీ ద్వారా నిమజ్జనం జరిగే ప్రదేశంలో ర్యాంపులు దగ్గర శుభ్రం చేయించాలని తెలుపుతూ నిమజ్జనం పూర్తయే వరకు ముఖ్యమంగా నాలుగు రోజులు ఏరియా ఆసుపత్రి తరుపున నిమజ్జనం ప్రదేశం మరియు భద్రాచలం నడిబొడ్డులో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేకమైన వార్డు అందుబాటులో ఉంచాలన్నారు. వినాయక మండలి శోబాయాత్ర జరిగే రూట్‌లో కరకట్ట, వాహనాలు పార్కింగ్ ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాట్లు చూడాలని అన్నారు. అదేవిధంగా దేవస్థానం తరుపున కరకట్ట మీద భారీ కేడింగులు, లైట్లు ర్యాంపులు, అలాగే దూరం నుండి వచ్చే భక్తులకు తప్పనిసరిగా దర్శనానికి అనుమతి ఇవ్వాలని అన్నారు. ఐటీసీ తరుపున దూరం నుండి వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు, అలాగే వైద్యశాఖ తరుపున స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు చేస్తూ అడ్వాన్స్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్నిమాపక శాఖ తరుపున కరకట్టపైన ఒక వాహనం అందుబాటులో ఉంచి మొబైల్ వాహనం ద్వారా ప్రతి గణేష్ మండలి దగ్గరకు తిరుగుతూ ఉండాలని, అలాగే మత్స్యశాఖ తరుపున 12 కంట్రీ బోట్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.

**అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ..**

భద్రాచలంలోనే కాక బయట మండలాల్లో ఉన్న గణేష్ మండలి సభ్యులు సామరస్యంగా ఉండి పండుగ జరుపుకోవాలని, గణేష్ మండలి దగ్గర డీజే సౌండ్ గాని, అలాగే అసాంఘిక కార్యక్రమాలు అనగా పేకాట, తాగుడు, జూదం వంటివి చేయకూడదని అలాగే సారపాక నుండి తప్పనిసరిగా శోభాయాత్రకు వస్తున్న గణేష్‌మండల భక్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. నిమజ్జనం జరుగు చివరి రెండు రోజులు మద్యం షాపులు బంద్ అయ్యే విధంగా చూస్తామని, మండపాల దగ్గరలో ఏవైనా వైన్‌షాపులు ఉంటే మూయిస్తామని, సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు గణేష్ నిమజ్జనం ప్రాంతాలకు వెళ్ళడానికి అన్ని రూట్లలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి నిమజ్జనంలో పనిచేసే సిబ్బంది అందరికి లైఫ్ జాకెట్లు అందించడం జరుగుతుందని తెలుపుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో చేసుకునే వినాయక చవితి పండుగను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా జరుపుకుని నిమజ్జనం కూడా అదేవిధంగా తప్పనిసరిగా అన్ని శాఖల అధికారుల సహకారం తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఎం.వీ.ఐ తిరుపతి, దేవస్థానం డీఈ రవీందర్, పీఆర్‌డీఈ మోహన్, వివిధ శాఖల అధికారులు, 8 మండలాల తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలి

**నిందితులపై చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌కు వినతి**

**మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*ఖమ్మంరూరల్ ఆగష్టు 25 ప్రభాతవార్త*



ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌ను గురువారం రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా కలిసి హత్యకేసుకు సంబంధించిన నివేదికను అందజేశారు. ఖమ మ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో ఈనెల 15వ తేదీన దారుణ హత్యకు గురైన తమ్మినేని కృష్ణయ్య హత్యకేసులో నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మంలోని పోలీస్ కమిషనరేట్‌లో ఆయన్ను కలిసి వివరించారు. ఈ కేసును వేగవంతం చేయాలని, కృష్ణయ్య కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను ఆయన విష్ణు యస్.వారియర్‌కు సూచించారు. కృష్ణయ్య హత్య జరిగిన తీరుతెన్నులు తెల్దారుపల్లిలో జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి సారాంశ నివేదికను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్‌తో తుమ్మల మాట్లాడుతూ కేసును నిష్పక్షపాతంగా వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని న్యాయా న్యాయా లను న్యాయవ్యవస్థకు నివేదిక రూపంలో కోర్టులో ప్రవేశపెట్టి నప్పటికీ అలాంటి నిందితులవల్ల కృష్ణయ్య కుటుంబానికి ప్రాణహానీ తలపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న తెల్దారుపల్లిలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవటం నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత దారుణమని వివరించారు. మాజీ మంత్రి అంతకుముందు తెల్దారుపల్లిలో జరిగిన తమ్మినేని కృష్ణయ్య దశదిన కర్మకు హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామంలో పూర్తిగా ప్రశాంతత నెలకొనే వరకు ప్రజలు సహకరించాలని కోరారు.